# కర్నూలు | నంద్యాల వార్త

29 సెప్టెంబర్ , 2024 ఆదివారం పేజీలు 4


## పాలన వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే కల్తీ అయిందంటూ దుష్ప్రచారం - మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లె, సెప్టెంబర్28, ప్రభాతవార్త:**
బనగానపల్లె పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నుండి ఆంజనేయస్వామి దేవాలయం వరకు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు కాలినడకన బయలుదేరి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి వినతిపత్రం సమర్పించి 108 టెంకాయలు కొట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కలియుగ దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని నాటి వైసీపీ ప్రభుత్వం పై ఇప్పటి టీడీపీ ప్రభుత్వం అసత్యారోపణలకు నిరసనగా ఆంజనేస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి వినతిపత్రం సమర్పించి 108 టెంకాయలు కొట్టి నిరసన తెలిపారు. శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిక్లరేషన్ అవసరమా అన్నారు. వంద రోజుల తెలుగుదేశం పార్టీ పాలనలో ప్రజా వ్యతిరేకతను పక్కదారి పట్టించడానికే దేవుడి లడ్డూ ప్రసాదం పై ఆరోపణలు చేస్తున్నారన్నారు. పోలీసులు మాకు నోటీసులు ఇవ్వడం అనైతిక చర్య అని, వైసీపీ కార్యకర్తలు, నాయకుల పై దాడులు చేస్తున్న టీడీపీ అనుచరులకు వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూ కల్తీ పై జరుగుతున్న.. ప్రచారానికి స్వస్తి చెప్పండి

**- సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ**

**ఆలూరు రూరల్, సెప్టెంబర్28, ప్రభాతవార్త:**
తిరుమల తిరుపతి లడ్డూ కల్తీ విషయం పై జరుగుతున్న ప్రచారానికి స్వస్తి పలకాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇతర ప్రభుత్వ పెద్దలకు సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ సూచించారు. సిట్ దర్యాప్తులో దోషులుగా తేలిన వారు ఎంతటివారైనా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం ఆలూరు ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాలను దేవుడిని అంటకట్టకూడదని ఈ విషయాన్ని ఇంతటితో ఆలపాని రామకృష్ణ హితవు పలికారు. తిరుమల లడ్డూ రాజకీయాల చుట్టు తిరుగుతుందని తెలిపారు. లడ్డూ కల్తీ పై అనుమానాలు ఉంటే దర్యాప్తు చేయాల్సిందేనన్నారు. సీఎం సిట్ దర్యాప్తుకు ఆదేశించారని కమిటీ దర్యాప్తు నివేదిక ఆధారంగా ఎవరి పాత్ర ఉందో వారి పై చర్యలు తీసుకోవాలని కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలన్నారు. దీనిని వదిలేసి మొత్తం లడ్డు చుట్టు రాజకీయాలు తిరగడం మంచిదికాదని ఆయన హితవు పలికారు. జనాల భావోద్వేగాలతో ఆడుకోవడం, మత విద్వేషాలు రెచ్చగొట్టడం మానుకోవాలని ఆయన కోరారు. మతం అజెండాతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. దేవాలయాలను కేంద్రం పరిధిలోకి తీసుకురమ్మని చెబితే దానికి జవాబు ఏముంటుందన్నారు. అందుకే ఈ వివాదానికి స్వస్తి పలకాలని రామకృష్ణ సూచించారు. ఈ కార్యక్రమంలో చేతివృత్తుల రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, భూపేశ్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన లబ్ధిదారులకు.. ఇళ్ళ స్థలాలలో నిర్మాణ పనులు చేపట్టండి

**: ఆత్మకూరు పురపాలక సంఘంలోని ప్రభుత్వ లేవుట్లపై పరిశీలన**

**: మన ఇళ్లు-మన గౌరవం కార్యక్రమంలో లబ్ధిదారులకు అవగాహన**

**: నంద్యాల జిల్లా కలెక్టర్ రాజా కుమారి**



**ఆత్మకూరు, సెప్టెంబర్28, ప్రభాతవార్త:**
అర్హులైన లబ్ధిదారులు మంజూరైన ఇంటి స్థలాలో నిర్మాణ పనులు చేపట్టే విధంగా లబ్ధిదారులు ముందుకు వెళ్లాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజాకుమారి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మన ఇళ్లు - మన గౌరవం అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ముందుగా మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, ఈఈ హరిగోపాల్, ఉమ్మడి జిల్లాల ఎస్సీ కార్పోరేషన్ ఈడి, నంద్యాల జిల్లా ప్రత్యేకాధికారిణి తులసిదేవి మర్యాద పూర్వకంగా పూలపుష్పంతో ఆహ్వానం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారురాలు మున్ని మహిళతో ప్రభుత్వం ఇచ్చిన ఇంటి నిర్మాణం పనులపై ప్రత్యేకించి మాట్లాడించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం అందించే ప్రధానమంత్రి యోజన పథకం క్రింద మంజూరైన పక్క గృహాలను లబ్ధిదారులు నిరి ్మంచుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజాకుమారి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 50,076 ఇళ్ల నిర్మాణం చేపడితే అందులో ఆత్మకూరు పట్టణంలో 4వేలకు పైగా లబ్ధిదారులు అర్హులుగా గురి ్తంచామన్నారు. 1894మంది లబ్ధిదారులు సొంతింటి కళ నేరవేర్చుకున్నారని తెలిపారు. 12,657మంది మంది లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. మొత్తం 30వేలు పైగా ఇళ్ల పూర్తి కావడం హర్షించదగ విషయమన్నారు. ఆత్మకూరు పట్టణంలోని చక్రం హోటల్ సమీపంలో ప్రభుత్వ లేవుట్ల కాలనీలో 1208 మంది లబ్ధిదారులు సొంతింటి కళ నేరవేర్చుకోవడం హర్షించదగ విషయమన్నారు. మరో 259 ఇంటి నిర్మాణం పనులు లెంటెల్ లెవల్‌లో ఉన్నాయన్నారు. 131 ఇళ్లు కల్వ కుర్తి నుంచి నంద్యాల మీదుగా వెళ్తున్న జాతీయ రహదారిలో సర్వం కోల్పోయిన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు కేటాయించి ప్రభుత్వం అందించే నష్టపరిహారం చెల్లించే విధంగా చొరవ తీసుకుంటామన్నారు. కాలనీలో నివాసం ఉండే ప్రజలకు అంతర్గత రోడ్లు, డ్రైనేజి కాల్వలు, విద్యుత్ దీపాలు, వాటర్ ట్యాంకులతో పాటు ప్రభుత్వం నుంచి అన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. మార్చి 31వతేదికి అర్హులైన లబ్ధిదారులందరు తప్పని సరిగ్గా పక్క ఇంటి నిర్మాణం పనులు చేపట్టాలని సూచించారు. లబ్ధిదారులు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1లక్ష80వేలతో ఇంటిని నిర్మించుకునే విదంగా కడ్డీలు, సిమెంట్, ఇసుక సరఫరా చేసే విదంగా అధికార యంత్రాంగం పనిచేస్తుందని వివరించారు. కాలనీలో రోడ్లు, డ్రైనేజి, పెండింగ్‌లో ఉన్న పనులను పర్యవేక్షణ చేశారు. ఆత్మకూరు తహశీల్దార్ రత్నరాధిక, మండల సర్వేర్ రాజశేఖరర్‌తో కలసి లేవుట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అన్ని విదాలుగా సహాయ, సహకరాలు అందించేందుకు ముందుకు వెళ్తున్నామని వివరించారు. మన ఇళ్లు, మన గౌరవం అనే కార్యక్రమంను రాష్ట్ర వా ్యప్తంగా కొనసాగించడంతో జిల్లాలోనే పెద్ద లేవుట్ ఆత్మకూరు పురపాలక సంఘంలో ఉండడం హర్షించదగ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఓబులేసు యాదవ్, ఎస్ఐ వెంకటర నారాయణరెడ్డి, ఆత్మకూరు హౌసింగ్ డీఈ రాజా రఘువర్మ, ఏఈ ఉమామహేశ్వరరెడ్డి, శ్రీశైలం దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్, టిడిపి నాయకులు వంగాల శివరామిరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్, మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, నంద్యాల జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కలిముల్లా, రాష్ట్ర మైనార్టీ సీనియర్ నాయకులు నాగూర్‌ఖాన్, మెప్మా మహిళ సంఘం నాయకురాలు ఉమాదేవి, సరోజ, లక్ష్మీదేవి, శిరిష, టిడిపి నాయకులు నూర్‌బేగ్, మోటర్ షఫివుల్లా, శాలిపైలా వ్రేన్, రవినాయక్, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులతో సమీక్ష నిర్వహించిన.. సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే



**ఆదోని, సెప్టెంబరు 28, ప్రభాతవార్త**
పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులు, అధికారులతో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిలు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లబ్ధిదారులు, అధికారులతో పలు విషయాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శాంత, కమీషనర్ కృష్ణ, అసిస్టెంట్ కమీషనర్ అనుపమ, టిడ్కో డిప్యూటీ ఇంజనీర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కలను సాకారం చేయడం ప్రభుత్వ లక్ష్యం

**- టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్**



**ఆలూరు రూరల్, సెప్టెంబర్28, ప్రభాతవార్త:**
అర్హులైన ప్రతిఒక్క లబ్ధిదారుడి సొంతింటి కలను సాకారం చేయడం ప్రభుత్వ లక్ష్యమని ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. శనివారం ఆలూరు పట్టణంలోని సచివాలయంలో మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమంలో లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం హౌసింగ్ డీఈ ఆదినారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ ఆదినారాయణ మాట్లాడుతూ నిర్మాణ దశలో నిలిచిపోయిన ఇళ్లకు ప్రభుత్వం బిల్లులు చెల్లించేందుకు ఆమోదం తెలిపిందన్నారు. ప్రజలు ప్రభుత్వం ఇచ్చే రూ.1.20నగదును సద్వినియోగం చేసుకుని గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడివో అల్లబకాష్, టీడీపీ మండల కన్వీనర్ అశోక్ యాదవ్, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాజారెడ్డిని మర్యాదపూర్వకంగా.. కలిసిన ఇన్‌స్పెక్టర్

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్28, ప్రభాతవార్త:**
బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని ఇన్‌స్పెక్టర్ పి.జయదేవ్ మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. అలాగే బీసీ రాజారెడ్డికి శాలువ కప్పి మొక క్కను అందజేశారు. బనగానపల్లె పట్టణానికి చెందిన పి.జయదేవ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ లీగల్ మెట్రాలజీ ప్రొద్దుటూరు నందు విధులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు బీసీ రాజారెడ్డి జయదేవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా బీసీ రాజారెడ్డిని ఎస్ఐ శోభారాణి మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఈ మేరకు బనగానపల్లెకు చెందిన శోభారాణి కర్నూలు టౌన్ నందు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శోభారాణికి బీసీ రాజారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



## పాలకొమ్ము చెట్టుపై.. మున్సిపాల్టిలో.. రచ్చ.. రచ్చ..!

**: అధికార, స్వతంత్ర కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వివాదం**

**: రోడ్లను కుదించుకుంటే పోతే నంద్యాలో రోడ్లు ఉండవు - తెలుగుదేశం సభ్యులు**

**: రోడ్డు కుందింపుపై పట్టుపట్టిన తెలుగు దేశం సభ్యులు**

**: పేదల ప్రజల కడుపు కొట్టకండి : వైసిపి**



**నంద్యాల, సెప్టెంబరు 28, ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాలలో పాలకొమ్ముచెట్టు గతి ఏమిటి అది ఎక్కడుందో చెప్పాలని వైసిపి కౌన్సిలర్లు పట్టుపట్టడముతో స్వతంత్ర కౌన్సిలరు శ్యాం సుందా లాల్ మధ్య తీవ్ర వాగ్వివాదము చోటు చేసుకోగా ఒకానొక దశలో సభను కంట్రోల్ చేయడానికి చైర్మన్ మాబున్నీసా చాలా శ్రమించాల్సి వచ్చింది. శనివారము ఉదయం 11.30 నిమిషాలకు నంద్యాల మున్సిపల్ సమావేశము చైర్మన్ మాబున్నీసా అధ్యక్షతన నిర్వహించారు. అజె ండా కట్టే ముందుగా మున్సిపాల్టికి నూత నంగా వచ్చిన అదికారులు సభకు పరిచయము చేసుకున్నారు. అనంతరము అజెండాను కొనసాగిం చాలని చైర్మన్ అదేశించడము అదికారి అజెండాను చదివి వినిపిస్తు యన్‌జి కాలనీలో లలితా నగరుల మధ్య రోడ్డు కుదింపు విషయమై తెలుగు దేశం సభ్యులు మాబువలి అభ్యంతము వ్యక్తం చేశారు. అసలు అక్కడ 80 అడుగు రోడ్డు ముందు గా 60అడుగులకు కుదిం చారు తర్వాత దానిని 30అడుగు లకు కుదించడానికి సభ్యులు అమోదము ఎలా తెలుపుతారని ప్రశ్నించారు. అనంతరము వైసిపి కోఆప్షన్ సభ్యులు దానిపై సుదీర్ఘ ప్రసంగము చేశారు. రోడ్డు కుదింపు విషయం వాయిదా వేయాలని తెలుగు దేశం సభ్యులు మాబువలి పట్టుపట్టారు. దీనితో వైస్ చైర్మన్ పాంషావలి కలుగ చేసుకుని అక్కడ నివాసముంటున్నది అంతా పేదలు, చిన్న చిన్న వ్యాపారులని చెప్పారు. వారిని ఇప్పుడు ఖాళీ చేయమంటే వారికి నష్టపరిహారము ఎక్కడ నుండి తేవాలి. మున్సిపాల్టికి అదాయం లేదు కదా అందుకు వాయిదా వేయవద్దని కోరారు. దీనితో మాబువలి కలుగ చేసుకుని ఇలా పేదలు, వ్యాపారులు అంటు పోతే నంద్యాలో రోడ్డు ఉండవని అందుకు వాయిదా వేయాలని పట్టు పట్టారు దీనితో చైర్మన్ వచ్చే సమావేశము వరకు అ అంశాన్ని వాయిదా వేశారు. అనంతము వైసిపి సభ్యులు మాట్లాడుతూ.. ప్రతాప్ ట్యాకీస్ వద్ద ఉన్న క్లాప్లెక్స్ విషముపై పాయంటు లేవనెత్తారు. దీనికి మరో సభ్యులు కలుగ జేసుకుని అక్కడున్న పాలకొమ్ము చెట్టు ఏమైందో తెలుపాలని కోరారు. మశీదు వద్ద ఉన్న బెత్తేడు స్థలము అక్రమణకు గురి అయిం దని తొలగించారు. మరి అక్కడున్న పాలకొమ్ము చెట్టు ఏమైందని దానిని హిందువులు ఎంతో పవిత్రము పూజించే వారని దాని కొమ్ములు వివాహసమయాల్లో తీసుకుని వెళ్లి శుభకార్యము జరుపుకొనే వారు అలాంటి చెట్టు ఏమైందో చెప్పాలని పట్టుపట్టారు. దీనితో స్వతంత్ర సభ్యులు కులుగ చేసుకుని 20 సంవత్సరాల క్రితము జరిగిన దానిని ఇప్పుడే ఎందుకు ప్రస్తావిం చాలని తీవ్ర స్వరముతో అన్నారు. దీనితో సభలో ఒకరిపై ఒకరు దుమెత్తి పోసుకున్నారు. అక్కడున్న స్థలము 1.5 సెంట్ల విషయంపై సభలో రచ్చ రచ్చ రేగింది. అ స్థలము ఎందుకు ఇతరులకు ఇవ్వాల్సి వచ్చింది అక్కడ సైకిల్ స్టాండు ఉండేదని దానిన ఎవరికి ఇచ్చారని సభ్యులు వాదోపస వాదాలు కొనసాగుతుండగా చైర్మన్ కంట్రోల చేయడానికి కష్టపడాల్సి వచ్చింది. ఈ అంశముపై చైర్మన్ స్పందిస్తు దానిని పూర్తి స్థాయిలో విచారణ చేయాలని అదికారులకు అదేశాలు జారీ చేశారు.

# చంద్రబాబు.. దేవుడితోనే పరాచకాలా.. ఖబడ్దార్

**: మాజీ మంత్రి బుగ్గన ఆద్వర్యంలో డోన్‌లో నిరసన యాత్ర**

**: కూటమి నేతలకు సద్బుద్ది ప్రసాదించాలంటూ గోవింద నామస్మరణ**

**: పరిపాలన చేతకాక.. మరిపించేందుకు మరీ ఇంత దిగజారుడా...!**



**డోన్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త**
కలియుగ వైకుంఠం శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రసాదను ఎందుకు అప్రతిష్టపాలు చేయాలనుకున్నావ్... ఎంతో పవిత్రంగా భావించే లడ్డుపై లేనిపోని ఆరోపణలు చేస్తూ భక్తుల్లో ఎందుకు భయాందోళనలు సృష్టిస్తున్నావ్... ప్రసాదంలో తప్పు జరిగివుంటే దోషులకు శిక్షలు పడాల్సిందే... అందులో నిజానిజాలు తేలాల్సిందే... దేవుడు వేసే శిక్షలకు ఎవ్వరూ అతీతులు కారు... అయితే అధికారంలోకి వచ్చిన కూటమి నేతలు చేస్తున్నదేంటి? దేవుడిని సైతం రాజకీయాల్లోకి లాగి కేవలం తమ వందరోజుల పాలనను ఎక్కడ జనం నిలదీస్తారోనన్న భయంతో లడ్డుపై విషప్రచారాన్ని చేపట్టి దానిని తమ ప్రభుత్వంపైకి నెట్టే ఒక నీచాతి నీచమైన దిగజారుడు రాజకీయాలను ఎందుకు చేయాలనుకున్నారంటే రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితోపాటు కూటమి నేతలను సూటిగా..ఘాటుగా ప్రశ్నించారు. రాజకీయాల్లో ప్రయోజనం పొందేందుకు ఏదీ దొరకలేదాయని అంటూ దేవుడిని సైతం రాజకీయాల్లోకి లాగిన నీచమైన స్వభావాన్ని ప్రజలందరూ ఈసడించుకుంటున్నారంటూ ధ్వజమెత్తారు. ఎక్కడైనా నాలుగు నెలలుగా కనీసం బడ్జెట్‌కూడా ప్రవేశపెట్టకుండా పరిపాలన సాగించిన ప్రభుత్వం ఎక్కడా వుండదని అది మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందన్నారు. మమ్మల్ని విమర్శించడానికేనా మిమ్మల్ని గెలిపించి అధికారంలోకి కూర్చోబెట్టింది అంటూ ప్రశ్నించారు. మంచి పాలనను చేయండి ప్రజల ఆమోదం పొందండి మళ్ళీ అధికారంలోకి వచ్చేందుకు మంచి పనులు చేస్తూ వారి మెప్పును పొందుందుకు ప్రయత్నం చేస్తే ఎవరు అడ్డుపడతారని అది చేతకాక ఒక్కో సంఘటనను ఒక వారంరోజులపాటు అదేపనిగా నాన్చుతూ రాద్దాంతం చేస్తున్నారని ఇంతకంటే నీచం ఇంకోటి వుండదన్నారు. సాక్షాత్తు కలియుగ వైకుంటేశ్వడితోనే పరాచకాలు ఆడుతున్నారని అందుకు తగిన మూల్యం చంద్రబాబు చెలి ంచక తప్పందంటూ హెచ్చరించారు. వైకాపా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా లడ్డుప్రసాదను అప్రతిష్టపాలు చేసేందుకు కూటమినేతలు చేస్తున్న విషప్రచారాన్ని తిప్పికొడ్తూ వారికి సద్బుద్దిని ప్రసాదించాలని కోరుతూ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖమంత్రి బుగ్గన రాజారెడ్డి ఆద్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన డోన్‌లో ఏడుకొండలవాడికి ఇష్టదినమైన శనివారంనాడు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

**గోవింద నామస్మరణతో నిరసన ర్యాలీ:**
పట్టణంలోని మధు ఫంక్షన్‌హాల్‌నుంచి బుగ్గన రాజారెడ్డి ఆద్వర్యంలో ఎపి మీట్ కార్పోరేషన్ మాజీ స్టేట్ చైర్మన్ శ్రీరాములు, ఎంపిపి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, జడ్పీటిసి బద్దల రాజ్‌కుమార్ తదితరుల నాయకత్వంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు గోవింద నామాలను జపిస్తూ పాదయాత్రద్వారా నిరసన ర్యాలీ నిర్వహించారు. శ్రీరామా థియేటర్, పాతబస్టాండ్, పోలీస స్టేషన్ మీదుగా శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంవరకు పాదయాత్ర చేసి గుడిలో పూజలను నిర్వహించారు. కూటమి నేతలకు సద్బుద్దిని ప్రసాదించి...ప్రజలకు మంచి పాలన అందించేలా చేయాలని దేవుడిని కోరుకున్నారు. కూటమి నేతల తప్పుడు విదానాలు, విషప్రచారాలతో భక్తుల్లో నెలకొన్న అనుమానాలు, సందిగ్దాలన్నీ తొలగిపోవాలని మనోభావాలు దెబ్బతినకుండా దేవుడిపై నమ్మకంతో ప్రతి ఒక్కరిని తిరుమలకు రప్పించుకో వాలంటూ వారు దేవుడిని మోకరిల్లారు.

**పాలన చేతకాక... తప్పుడు విషప్రచారాలు:**
చంద్రబాబు నిజస్వరూపం ఎప్పుడూ...

2లో

## వెంకన్న కొండపై మాజీ సీఎం జగన్ పాపాలే ఆయన మెడకు చుట్టుకున్నాయి

**: సీఎం చంద్రబాబు చొరవతోనే అక్రమాలు బయటపడ్డాయి : నంద్యాల ఎంపీ**



**పగిడ్యాల, సెప్టెంబరు 28, ప్రభాతవార్త**
ప్రపంచంలోని హిందువుల ఆరాధ్యదైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామితో పెట్టుకున్నోడు ఇంతవరకు ఎవ్వరు కూడాను బాగుపడిన దాకలాలు లేవనీ ఐదేళ్ల వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో టిటిడిలో చేసిన ఘోరాలు పాపాలు ఆయన మెడకు చుట్టుకున్నాయనీ నంద్యాల ఎంపీ లోక్‌సభ టిడిపి ఫ్లోర్‌లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పాతముచ్చుమర్రిలో నూతన నిర్మించిన అగన్వాడీ కేంద్రాన్ని శనివారం డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ హిదువులేకాదు ఇతర మతస్తులు కూడాను తిరుపతి లడ్డును పవిత్రంగా బావించి తింటారనీ నాలుగు గోడల మధ్య బైబిల్ చదివే జగన్మోహన్‌రెడ్డి తిరుమలను ఎలా గౌరవిస్తారనీ అన్నారు. రాష్ట్రంలోని అన్నివ్యవస్థలను జగన్మోహన్‌రెడ్డి పాలనలో చిన్నాబిన్నం అయ్యాయనీ ఏకంగా తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను దెబ్బతిసి హిందువుల మనోబావాలను దెబ్బతీసి గాయపరిచారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడ గానే గత జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్లపాలనలో టిటిడీ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై దృష్టిసారించి ఏకంగా పవిత్రమైన టిటిడి లడ్డులోనే పంది, చేప, గోవుల కొవ్వులను నెయ్యిస్థానంలో కల్తీచేశా రన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని ల్యాబ్ లలో బయటపడటం ఆందోళన కలిఇస్తున్నారు. టిటిడీ లో జగన్మోహన్‌రెడ్డి గ్యాంగ్ ఆరాచకాలు సీఎం చంద్రబాబు నాయుడు సాక్ష్యంతో బయటపెడితే సమాధానం చెప్పకుండా మళ్లీనిందలు వేయడం ఇతర కులాలను జగన్మో హన్‌రెడ్డి రెచ్చగొట్టడం సరికాద న్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కోటేశ్వ రమ్మ, ఏసిడిపిఓ మంగవల్లి, తహశీల్దార్ శివరా ముడు, ఎంఈఓ పి.సుభాన్, ఈఓఆర్‌డి నాగేంద్రప్ప, మండల ఎఈ వెంకటేశ్వర్లు, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు శేషమ్మ, మాజీ జెడ్పీటిసి నాగేశ్వరావు, కట్టుబడి శ్రీని వాసులు నాయుడు, కాటం వెంకట్రామిరెడ్డి, పండుగ జయరామిరెడ్డి, పల్లె సత్యనారా యణరెడ్డి, డాక్టర్ కరింభాష, అంగన్వాడీ టీచర్లు , ఆయాలు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్లలు, బైరెడ్డి అభిమానులు, గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూటమిలో.. అగ్గి రాసుకుంది..!

**- కమీషనర్‌ను నిలదీసిన టిడిపి కార్యకర్తలు**

**- పోలీసులు రంగప్రవేశం**

**- ఈ నెల 30న అజెండాలో చేర్చుతానన్న కమీషనర్**



**ఆదోని, సెప్టెంబరు 28, ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వంలో ఆదోనిలో తెలుగుదేశం, బిజెపిల మద్య అగ్గి రాసుకుంది. మున్సిపల్ కౌన్సిల్ అజెండాలో అన్నాక్యాంటీన్‌కు చేపట్టిన పనుల బిల్లును చేర్చిన అంశాన్ని మార్చడంపై టిడిపి కార్యకర్తలు ముని ్సపల్ కమీషనర్‌ను నిలదీశారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో టిడ్కో ఇళ్ల లబ్దిదారుల సమీక్ష సమావేశం జరుగుతుండగా టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకున్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి కూడా ఉన్నారు. టిడిపి నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బంధువు రంగస్వామి కమీషనర్‌తో మాట్లాడుతూ ఈ నెల 28న కౌన్సిల్ సమావేశం జరగాల్సి ఉంది కానీ కౌన్సిల్ సమావేశం వాయిదా వేశారు. పొందుపరచిన అజెండాను మార్చ డంతోనే వాయిదావేశారా..?అందులో పొందుపరిచిన అజెండాను..

2లో

# చంద్రబాబు.. దేవుడితోనే పరాచకాలా.. ఖబడ్దార్

**(మొదటి పేజీ తరువాయి ) :** ఒక్కటేనని అసలు నిజాన్ని పక్కదారిపట్టించేందుకు మరో కోణాన్ని ఎన్నుకుని దాన్ని ప్రచారం చేస్తూ వాస్తవాలు దాచిపెట్టడం ఆయనకు రాజకీయాల్లో వెన్నతో పెట్టిన విద్యయని బుగ్గన అన్నారు. అనంతరం పాత్రికేయులతో బుగ్గన మాట్లాడుతూ కూటమినేతలపై సిఎం చంద్రబాబుపై తీవ్రంగా విమర్శనాస్త్రాలను సందించారు. ఎంతో నమ్మకంతో వారికి ఏదైనా మేలు చేస్తారన్న ఉద్దేశ్యంతో మాపాలనను కాదనుకుని కూటమిని గద్దెనెక్కిస్తే నాలుగు నెలలుగా మీరు సాదించేంది ఏమిటని సూటిగా ప్రశ్నించారు. టైంటేబుల్ పెట్టుకుని 15రోజులపాటు ఒక సబ్జెక్టు అన్నట్లు లడ్డు, కాదంబరి, జత్వాని, బుడమేరు వీటిపైనే కాలయాపన చేస్తూ వారి పాలనను గుర్తించకుండా చేస్తే కుటిల పన్నాగాలను చంద్రబాబు పడుతున్నారని అన్నారు. మరీ ఇంతనీచారినిక దిగజారిపోయి దేవుడినికూడా రాజకీయాల్లోకి లాగి లబ్ధిపొందాలన్న నిక్రుష్టపు ఆలోచన దేశంలో ఎవ్వరికీ రాదని అన్నారు.

**బడ్జెట్ ప్రవేశపెట్టకుండా పాలన...సిగ్గు..సిగ్గు...**

నాలుగునెలలు అయినప్పటికి కనీసం బడ్జెట్‌కూడా ప్రవేశపెట్టలేని నిసహాయ స్థితిలో కూటమి ప్రభుత్వం వుందని అంటూ ఇంతకన్నా సిగ్గుచేటు ఇంకోటి ఉండదన్నారు. ప్రభుత్వం మారింది... పాలనమారింది...విదానాలు మారాయంటూ కూటమి నేతలు చేస్తున్న ప్రకటనలను బుగ్గన తప్పుపడ్తూ వ్యంగ్యాస్త్రాలను సందించారు. అవున్నా వినానాలు మారాయిని అమ్మఒడి, రైతు బరోసా, ఆసరా, విద్యాదీవెన, వసలతి దీవెన, చేయూతలు మాయమైపోయయని నీకు 15వేలు...నీకు 18వేలు, నీకు 3వేలు అంటూ మీరు చెప్పిన లెక్కలు గోడలపై రాసుకుని మురిసిపోతున్నామన్న విదానాలు అందరూ తలచుకుంటున్నారని బుగ్గన అన్నారు. కార్యక్రమంలో ప్యాపిలి వైకాపా నేతలు కమతం భాస్కర్‌రెడ్డి, ఎర్రగుంట్లపల్లి రజిని రెడ్డి, గండికోట చిన్నరామాంజి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ బోరెడ్డి పుల్లారెడ్డి, మల్లెంపల్లి రామచంద్రుడు, డోన్ వైకాపా నేతలు ఆర్‌యి రాజవర్దన్, పట్టణ అధ్యక్షులు కురుకుంద హరిప్రకాష్, మున్సిపల్ కౌన్సిలర్లు సుమలత, మల్లికార్జునరెడ్డి, నాగేంద్ర, మహేశ్వరరెడ్డి, జనార్దన్, కాలేషా,మిట్టా రవికుమార్, పాలుట్ల రఘురాం, తారకరామానగర్ సుంకన్న, ఇందిరానగర్ రంగస్వామి, వైకాపా బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్, కొండపేట సతీష్, మాజీ సింగిల్‌విండో ప్రెసిడెంట్ సోమేష్ యాదవ్, వెంకటనాయునిపల్లి రామక్రిష్ణ, రాజు, కమలాపురం బొబ్బల శివరామిరెడ్డి, మెట్టుపల్లి విష్ణు, శేఖర్‌యాదవ్, మల్యాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కూటమిలో.. అగ్గి రాసుకుంది..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కాకుండ కొత్త అజెండా పెట్టడంలో అంతర్యమేమిటి అన్నారు. అలాగే మున్సిపల్ కమీషనర్,అసిస్టెంట్ కమీషనర్‌కు ప్రైవేటు వాహనాల బిల్లును ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. ఈ రెండింటికి సమాధానం చెప్పాలని లేక మీపై వైసిపి ఒత్తిడి ఏమైనా ఉందా అని నిలదీశారు. ఐదేళ్ల పాటు రౌడీరాజ్యాన్ని తట్టుకుని కూటమి అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తే మాకు దక్కే మర్యాద ఏమిటన్నారు. మా ముఖ్యమంత్రి మా ప్రభుత్వం మా ఎమ్మెల్యే ఉన్నప్పటికీ మా బిల్లులు నిలుపుదల ఎలా చేస్తారన్నారు. మా భార్య పిల్లల నగలు తాకట్టు పెట్టి మా ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్నాక్యాంటీన్‌లను ఆదోనిలో ప్రారంభిం చాలన్న ఉద్దేశ్యంతో టిడిపి కార్యకర్తలైన మేము మరమత్తు పనులు తక్కువ కోటింగ్ చేసి ఎలాంటి లాభాపేక్ష లేకుండా కాంట్రాక్టు పనులు చేపడితే అజెండాలో చేర్చి మరల తీసివేస్తారా ఇది ఎంతవరకు సబబు అన్నారు. రాజకీయ క్రీడలో కమీషనర్ నోరు మెదపలేదు. మా కూటమి ఎమ్మెల్యే అయినా మా ప్రశ్నను కమీషన్‌ను అడగాలని సూచించారు. టిడిపి కార్యకర్తలు కమీషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కమీషనర్ సమాధానం చెప్పాకే బయటికి వెళ్లాలని తలుపులు వేసి బైఠాయించారు. పరిస్థితి అదుపు తప్పడంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పోలీస్ సిబ్బందిని రప్పించాడు. ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వారికి సమాధానం చెబుతూ అన్నా క్యాంటీన్ మరమత్తుల్లో నాణ్యత లేదని అనేక ఫిర్యాదులు రావడం,వాహనాలకు వైట్ బోర్డు ఉండడంతోనే అజెండాను మార్చడం జరిగిందన్నారు. నాణ్యత లేదని ఎమ్మెల్యే చెప్పినప్పుడు అధికారులు అన్నాక్యాంటీన్‌ను ఎందుకు ప్రారంభించారన్నారు. గొడవ సద్దుమణిగేటట్లు లేకపోవడంతో పోలీసులు టిడిపి కార్యకర్తలను కౌన్సిల్ హాల్ నుండి ఆఫీసు బయటకు తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే పార్థసారథి అధికారులతో ప్రెస్ మీట్ పెట్టారు.

**కూటమికి..చంద్రబాబుకు అవమానం..:** ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ అన్నా క్యాంటీన్‌పై అనేక ఫిర్యాదులు కమీషనర్,తనకు రావడం వలనే అజెండాలో నుండి తొలగించడం జరిగిందన్నారు. కౌన్సిల్‌లో వైసిపి శాతం ఎక్కువ ఉండడం,తీర్మాణం కాదన్న ఉద్దేశ్యంతో అంశాన్ని పక్కన పెట్టడం జరిగిందన్నారు. టిడిపి నాయకుడు మీనాక్షినాయుడు బంధువులే ఇలా రాద్ధాంతం చేస్తున్నారన్నారు. అన్నాక్యాంటీన్‌లను పరిశీలించి అజెండాగా పెట్టాలన్న ఉద్దేశ్యంతో వచ్చే సమావేశంలో పెట్టడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. నాణ్యత పరిశీలించి అక్రమాలకు తావులేకుండ చేయడమే ధ్యేయమన్నారు. ప్రజల డబ్బును వృధా చేయకుండ అరికట్టడానికి నన్ను ప్రజలు గెలిపించారన్నారు. కమీషనర్‌కు పెట్టిన వాహనంకు ఎవరైతే ఓనర్ ఉంటారో వారే డ్రైవర్‌తో పాటు డీజిల్ కూడా వేయించే బాధ్యత ఉంటుందన్నారు. పట్టణంలో పూడిక పనులు చేబడితే ప్రశ్నిస్తున్నారని ప్రభుత్వం నిధులు ఇవ్వడం వలనే వెంటనే పనులు చేపట్టామన్నారు. అన్నాక్యాంటీన్లు ప్రతిష్టాత్మకం కాబట్టి నాణ్యత పాటించక,కాంట్రాక్టర్ అయిన మీనాక్షినాయుడు బంధువు అయిన మా ప్రభుత్వం అంటే ఎలా..?చంద్రబాబు అక్రమాలకు తావులేకుండా చూడాలని అంటున్నారని గుర్తు చేశారు. వీరి ప్రవర్తన కూటమికి,చంద్రబాబుకు అవమానం అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో కూడా సభ నుండి వెళ్లిపోయారన్నారు. టిడిపిలో ఐదు గ్రూపులు ఉండగా మీనాక్షినాయుడుకి 60శాతం ఇచ్చినట్లు గుర్తు చేశారు. నీతి నిజాయితీగా పని చేసేందుకు ఎమ్మెల్యేగా ఉన్నానని తాటాకుల చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. బాధపడే వారంతా మీనాక్షినాయుడు బంధువులేనన్నారు. ఆదోని ప్రభుత్వ శాఖలో పనిచేయడానికి ఉద్యోగస్తులు భయపడుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను తీర్చడానికి పారదర్శకంగా ఉంటామన్నారు. ఈ అంశం అంత టీకప్పులో తుఫాన్‌లాంటిదని మెమొరాండం ఇచ్చి ఉంటే కచ్చితంగా కౌన్సిల్‌లో చేర్చేవారమన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటికి వెళ్లిపోయారు.

ఈ నెల 30న చేర్చుతా :- మీనాక్షినాయుడు తనయుడు భూపాల్‌చౌదరి సంఘటన స్థలానికి చేరుకున్నారు. మా అంశం కమీషనర్‌కు సంబంధించిందని ఎమ్మెల్యేది కాదని పోలీసులతో చెప్పడంతో కమీషనర్‌తో భేటీ చేయించారు. భేటీలో కమీషనర్,టిడిపి ముఖ్యమైన నాయకులు,విలేకర్లు పాల్గొన్నారు. భూపాల్‌చౌదరి మాట్లాడుతూ మాకు అధికారులు అంటే అపారమైన గౌరవం ఉందని అజెండాలో చేర్చి నాణ్యత లేదంటూ తీసివేయడం తప్పు కాదా..అని అడిగారు. ఇందుకు కమీషనర్,డిఈ మాట్లాడుతూ మేము కొత్తగా వచ్చాం..జరిగింది తప్పే కాబట్టి ఈ నెల 30న జరిగే కౌన్సిల్ సమావేశంలో చేర్చుతామని విలేకర్ల ముందు హామీ ఇవ్వడంతో భూపాల్ చేతులు జోడించి వెళ్లిపోయారు. అంతకుముందు టిడ్కో సమావేశానికి హాజరైన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు సమస్యను టిడిపి కార్యకర్తలు వివరించగా రాతపూర్వకంగా రాసి తనకు ఇవ్వాలని వెళ్లిపోయారు. డిఎస్‌పి సోమన్న ఆద్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ అనుపమ,ఛైర్మన్ శాంత,టిడిపి నాయకులు రంగస్వామి,వెంకటేష్ చౌదరి,శ్రీనివాసులు చౌదరి,బాబునాయుడు,వెంకటేష్, తిమ్మప్ప,లక్ష్మీనారాయణ,గోనబావి గోపాల్,చాంద్ భాషా,పాల రంగన్న తదితరులు పాల్గొన్నారు.

# సిసిరోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన తుగ్గలి నాగేంద్ర దంపతులు

**తుగ్గలి,సెప్టెంబరు 28,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తుగ్గలిలోని బిసి కాలనీకి వెళ్లే రోడ్డు మార్గానికి సిసిరోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు టిడిపి పార్టీ కార్యనిర్వాహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర ఆయన సతీమణి మాజీ జడ్‌పిటిసి సభ్యురాలు వరలక్ష్మిలు శనివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం అధికారం చేపట్టిన 100రోజుల్లో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా బిసి కాలనీకి,శ్రీ సీతారాముల దేవాలయం,హాస్పిటల్‌కు వెళ్లేందుకు సిసిరోడ్డు లేక ఇబ్బంది పడేవారన్నారు. ప్రజల సౌకర్యార్థం సిసిరోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. అలాగే రాబోయే రోజుల్లో పత్తికొండ ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులు మంజూరు చేయించి గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని అన్నారు. బిసి కాలనీవాసుల కొన్నేళ్ల కల నెరవేరుస్తున్న తుగ్గలి నాగేంద్ర దంపతులకు కాలనీవాసులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి,పలువురు పాల్గొన్నారు.

# శ్రీవారి లడ్డూపై చంద్రబాబు నీచ రాజకీయం

**:- వైఎస్పీ సీనియర్ నాయకుడు తుగ్గలి శ్రీనివాస్‌రెడ్డి**

**తుగ్గలి,సెప్టెంబరు 28,ప్రభాతవార్త :** మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడారని నీచ రాజకీయం చేయడం దుర్మార్గమని వైసిపి సీనియర్ నాయకుడు తుగ్గలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం వైసిపి పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రమైన తుగ్గలిలో మండలంలోని వైసిపి నాయకులు జడ్‌పిటిసి పులికొండ నాయక్,ఎంపిపి ఎర్ర నాగప్ప,వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి,మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,శభాష్‌పురం హనుమంతు,యువ నాయకుడు శేఖర్‌రెడ్డితో పాటు మరింతమంది నాయకులు కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తిరుమల పవిత్రతకు చంద్రబాబు భంగం కలిగించారని ఆయన చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో పాప ప్రక్షాళన పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తుగ్గలి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయ లబ్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు వాడారని దేవుడిని కూడా రాజకీయాల్లోకి లాగి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని తీవ్రంగా మండిపడ్డారు. లడ్డులో కల్తీ బాబు సృష్టి అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100రోజుల్లో ప్రజలకు చేసింది శూన్యమని అన్నారు. దానిని కప్పి పుచ్చుకునేందుకే మోసపూరిత పాలన కొనసాగిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇదంతా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు హుస్సేన్,కోఆప్షన్‌మెంబర్ చాంద్‌భాషా,అట్ల బసిరెడ్డి,గోపాల్‌రెడ్డి, రామకొండ సుధాకర్‌రెడ్డి,సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి,కమల్ భాష,నాగభూషణం రెడ్డి,రామచంద్రారెడ్డి,రాతన మోహన్‌రెడ్డి, గుంతా రఘు,విష్ణువర్ధన్‌రెడ్డి,రామకొండ చంద్రశేఖర్‌రెడ్డి,రాఘవరెడ్డి,నాగిరెడ్డి,సతప్ప భీమానాయక్,ఉప సర్పంచ్ రామాంజనేయులుతో పాటు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవుకులో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం

**అవుకు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా శనివారం చేపట్టిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమాన్ని అవుకు పట్టణంలో గృహనిర్మాణశాఖ వారి ఆధ్వర్యంలో లబ్దిదారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సంబంధిత అధికారి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరైన ఇళ్ళను మార్చి 2025 కల్లా పూర్తిచేయాలని ఆయన తెలిపారు. కొంతమంది గృహాలు నిర్మించుకుంటున్నారని వాటి నిరా ్మణాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు చల్లా విజయభాస్కర్‌రెడ్డి, మాజీ టిడిపి ఎంపిటిసి మిద్దె ప్రసాద్, తిక్కన్న, మిద్దె సుబ్రమణ్యం, ఎంపీడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఈఓ ఆశ్విన్‌కుమార్, వెటనరీ డాక్టర్ భారతి, సంబంధిత అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం

**సిబెళగల్, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** సిబెళగల్ మండలంలోని బురాన్‌దొడ్డి గ్రామంలో మండల స్పెషలాఫీసర్ శ్యామల ఆధ్వర్యంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు శనివారం శ్యామల గ్రామంలోని సచివాలయంలో గృహ నిర్మాణ లబ్దిదారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఇల్లు నిర్మించుకున్న లబ్దిదారులు ఎవరైనా ఉంటే వారు ఇళ్లను పూర్తి చేసుకోవాలని వారికి వెంటనే ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తుందని ఆమె తెలిపారు. ఇల్లు నిర్మించుకునే లబ్దిదారులకు ఉచిత ఇసుక, సిమెంట్ ఇతర సామాగ్రి అందే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపి వాటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె లబ్దిదారులకు తెలియజేశారు. ఇల్లు మంజూరైన ప్రతి లబ్దిదారుడు ఇంటిని నిర్మించుకోవాలని ప్రభుత్వం నుండి అందే ఆర్థిక సహాయం పొంది ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు. లబ్దిదారుల్లో ఎవరైనా పొదుపు మహిళలు ఉంటే వారు ఇల్లు నిర్మించుకునేందుకు పొదుపు ద్వారా లోన్ ఇప్పించే సదుపాయం ప్రభుత్వం కల్పిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఇల్లు నిర్మించుకున్న లబ్దిదారులకు నీటి కుళాయి, విద్యుత్ కనెక్షన్ సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఏ.సి.రాముడు, హౌసింగ్ ఏఈ సుమంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోనె నాయక్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, గ్రామ నాయకులు, వెలుగు సిబ్బంది, లబ్దిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి పాఠశాలలో ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు

**గడివేముల, సెప్టెంబర్28, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో శనివారంనాడు స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుడైన భగత్‌సింగ్ గురించి కొన్ని విషయాలను పిల్లలకు తెలియజేశారు. భగత్‌సింగ్ యువతకు ఆదర్శమని, ఆయన ఆశయాలను మనం పాటించాలన్నారు. బగత్‌సింగ్ బ్రిటీష్ వారి అరాచక పాలనకు ఎదురొడ్డి పోరాటాలు చేశాడన్నారు. భగత్‌సింగ్ పేరు వింటేనే రోమాలు నిక్కపొడుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాఘవేంద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలని జడ్జికి వినతిపత్రం అందించిన బార్ అసోసియేషన్

**బనగానపల్లె, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** హైకోర్టు పోర్ట్ పోలియో న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మధరావు ఉమ్మడి కర్నూలు జిల్లా కోర్టులో జిల్లాలోని న్యాయమూర్తులతో శనివారం కాన్ఫరెన్స్ నిర్వహించారు. బనగానపల్లె బార్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు కోర్టు పునర్నిర్మాణం, కొత్త జడ్జి నియామకం, ఇతర సమస్యల పరిష్కారం కొరకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఖాజా హుస్సేన్ సాహెబ్ మరియు ఇతర సభ్యులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. దీని మీద పోర్ట్ పోలియో జడ్జి సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఖాజా హుసే ్సన్ సాహెబ్, సెక్రటరీ వెంకటేశం, జాయింట్ సెక్రటరీ ఎస్.ఎం.డి.అల్లావుద్దీన్, మాజీ ఏజీపీ, సీనియర్ న్యాయవాది బి.అబ్దుల్ ఖైర్, శ్రీనివాసమూర్తి, ఆజాం హుస్సేన్, ఇర్ఫాన్ అబ్బాస్, మహబూబ్ బాషా, షేక్షావలి, లా విద్యార్థి ఆరిఫ్ పాల్గొన్నారు.

# జగన్ డిక్లరేషన్ ఇవ్వాల్సిందే

**-బీజేపీ ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యాక్షుడు రవినాయుడు**

**గోనెగండ్ల సెప్టెంబరు 28 ప్రభాతవార్త**

జగన్ డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని బీజేపీ ఓబిసి మోర్చా కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు గద్వాల రవినాయుడు అన్నారు.ఈసందర్భంగా రవినాయుడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి తన ప్రభుత్వ హయంలో వచ్చిన అవినితి ఆరోపణల,తిరుమల వెంకన్న ప్రసాదం కల్తీ పై ప్రజలు నిరసనను దృష్టి మల్లించేందుకే తిరుమల క్షేత్ర దర్శనానికి పోగ్రామ్ పెట్టుకున్నారని తెలిపారు.అయితే ప్రజా సంఘాల నుంచి దార్మిక సంఘాలు,సాధువులు,హిందూ మేధావుల నుండి పెద్ద ఎత్తున జగన్ క్రిష్టయన్ అయినందున తిరుమల దర్శనం చేయాలంటే హిందూ ధర్మంపై విశ్వాసం,గౌరవం ఉన్నాయని డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని అన్నారు.అయితే డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేక జగన్ తన తిరుమల క్షేత్ర దర్శనాన్ని వాయిదా వేసుకోవాడం జరిగిందని అన్నారు.ప్రజల నుండి పెద్ద ఎత్తున్న నిరసనలు వ్యక్తం అవుతున్నప్పటికి డిక్లరేషన్ ఇవ్వడానికి జగన్ వెనకాడుతున్నారంటే అర్థం హిందూ ధర్మం పట్ల విశ్వాసం లేదని ఆయన తెలిపారు.అలాగే తన ప్రభుత్వ హయాంలో తిరుమల ప్రసాదం నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వు కలపి తయారుచేసిన లడ్డు పైన అంతర్జాతీయ స్థాయిలో తిరుపతి పైన ఉన్నటువంటి విశ్వాసం ద్యామేజ్ అయిందని తెలిపారు.కల్తీ పై వచ్చిన ఆరోపణలకు జగన్ స్పందించి తాను దోషిని కాదని నిరూపించుకొవాలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని అన్నారు.టిటిడి బోర్డు సభ్యుల తప్పును సమర్థించడం మానుకొని రాష్ట్ర ప్రజలందరికి తక్షణమే క్షమాణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

# ఎల్లార్తి షేక్షావలి షాషావలి దర్గాలకు విద్యుత్ దీపాలతో అలంకరణ

**హోళగుంద, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** హజరత్ షేక్షావలి, షాషావలి ఉరుసు సందర్భంగా దర్గాలకు విద్యుత్ దీపాలతో సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో యువనేత ఎస్.కె.గిరి, దర్గాన్నలు అలంకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్గాలకు వచ్చే భక్తులకు తాత వారి ఆశీర్వాదలు ఎప్పుడు ఉంటాయన్నారు. ఎల్లార్తి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకునే బాధ్యత తమ పై ఉందని వారు పేర్కొన్నారు. అలాగే ఉరుసు పురస్కరించుకుని గ్రామంలో స్తంభాలకు విద్యుత్ దీపాలు లేనిచోట విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. దర్గాకు వచ్చే భక్తులకు అన్ని వసతులు, వాహనాల పార్కింగ్ కూడా ఏర్పాటు చేశామని వారు తెలిపారు.

# దూదేకుల సంఘం రూ.40వేలు ఆర్థిక సహాయం

**హోళగుంద, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందిలో దూదేకుల సంఘం వారు ఈనెల 23వ తేదిన యాక్సిడెంట్ కారణంగా తీవ్రంగా గాయాలపాలైన ఖలందర్ అనే యువకుడికి రూ.40వేలు హోళగుంద దూదేకుల సంఘం నాయకులు తమ వంతుగా సహాయం అందించారు. ఈ సందర్భంగా దూదేకుల సంఘం నాయకులు మాట్లాడుతూ ఖలందర్ అనే యువకుడు ఇంటి నిర్మాణ కూలీగా పనిచేస్తూ జీవనం గడిపేవారన్నారు. పని ముగించుకుని సాయంత్రం ద్విచక్ర వాహనం ఇంటికి వస్తుండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో కుడి కాలికి తీవ్ర గాయాలై చికిత్స కొరకు దాతల సహాయం కోరారన్నారు. వెంటనే స్పందించిన హోళగుంద దూదేకుల సంఘం వారు రూ.40వేలు ఆర్థిక సహాయం అందించారు.

# పది మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

**బనగానపల్లె, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** పేకాటడుతున్న పది మందిని అరెస్ట్ చేసినట్లు బనగానపల్లె అర్బన్ సీఐ కృష్ణయ్య యాదవ్ శనివారం తెలిపారు. సీఐ కృష్ణయ్య యాదవ్ తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని కొండపేటలోని బీఎస్‌ఎన్‌ఎల్ టవర్ దగ్గర పేకాటాడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ దుగ్గిరెడ్డి, సిబ్బందితో కలిసి దాడి చేసి పది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.9,960 నగదును స్వాధీనం చేసుకున ్నట్లు సీఐ తెలియజేశారు.

# షిరిడి సాయిబాబా 189వ జన్మదినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు

**హోళగుంద, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందలో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా 189వ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు సాయి పురోహిత్ వై.రమేష్‌బాబు, సాయిమాత హెచ్.ఉషాలు శనివారం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29వ తేది ఉదయం 5.15గంటలకు సాయిబాబాకు కాగడ హారతి అలాగే ఉదయం 6.01గంటలకు మంగళహారతి ఉంటుందన్నారు. కావునా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# రామకృష్ణాపురం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు

**బనగానపల్లె, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల రామకృష్ణాపురం గ్రామంలో డోన్ డీఎస్పీ శ్రీనివాసులు ఆదేశాల మేరకు బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథరెడ్డి, నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల ఫ్యాక్షన్ గ్రామాల్లో నిరంతర నిఘా ఉంచడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీవారి లడ్డు ప్రసాదంపై దుష్ప్రచారం చేయడం తగదు

**- జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి**

**గడివేముల, సెప్టెంబర్28, ప్రభాతవార్త;** తిరుమల తిరుపతి లడ్డు మహా ప్రసాదమని, అలాంటి శ్రీవారి లడ్డుపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేయడం తగదని వైసీపీ నాయకులు, జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం లడ్డుపై చేస్తున్న దుష్ప్రచారంకు నిరసనగా వైసీపీ పార్టీ పాణ్యం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని బిలకలగూడూరులోని బాలాజీ ఆలయంలో ఎంపీపీ నాగమద్దమ్మ, జెడ్పీఈసీ ఆర్‌బి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి వారికి వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ తిరుమల తిరుపతి మహా ప్రసాదానికి ఎంతో చరిత్ర కలిగి ఉందని, అలాంటి లడ్డును అపవిత్రం చేశారని మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై నింద వేయడం సరికాదన్నారు. నాయకులు మధుసూదన్, మండల కన్వీనర శివరామిరెడ్డి, మాధవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, చంద్రమౌళేశ్వర్‌రెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, ఎల్లారెడ్డి, మహేష్‌రెడ్డి, కరిమద్దెల పుల్లయ్య, వెంకటరమణయాదవ్, బొరుగుల శీను, బాలచిన్ని తదితరులు పాల్గొన్నారు.

# పెసరవాయిలో మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమం

**గడివేముల, సెప్టెంబర్28, ప్రభాతవార్త;** మండలంలోని పెసరవాయి గ్రామంలో శనివారంనాడు మన ఇల్లు- మన గౌరవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ భాస్కర్ మాట్లాడుతూ గ్రామంలో మట్టి మిద్దెల్ల నివసించే వారికి స్లాబ్ గృహాలు కట్టుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రాష్ట్ర తెలుగు మహిళా ఆర్గనైజేషన్ సెక్రటరీ లక్ష్మిదేవి, పెసరవాయి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ ఆశయాలను సాధించాలి

**- ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు**

**కౌతాళంరూరల్, సెప్టెంబర్28, ప్రభాతవార్త;** స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ భగత్‌సింగ్ ఆశయాలను సాధించాలని ఏఐఎస్ఎఫ్ మండలాధ్యక్షుడు సాయివర్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం భగత్‌సింగ్ 117వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయివర్మ మాట్లాడూత భగత్‌సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బ్రిటీష్ వాదుల గుండెల్లో భగత్‌సింగ్ సింహస్వప్నమని చెప్పారు. బ్రిటీష్ వారిని ఎదురించి ఉరికొయ్యను ముద్దాడి అమరుడయ్యాడన్నారు. భగత్‌సింగ్ సేవలు మరువలేనివని, ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ దేవిద్, మండల కార్యదర్శి హనుమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు గురుబసవరాజ్, మండల ఉపాధ్యక్షుడు గంగారాం, శివశంకర్, విజయ్‌కుమార్, చరణ్, మహేష్, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గృహాలను మార్చిలోపు నిర్మించుకోవాలి

**మంత్రాలయం,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త:** ప్రభుత్వం తరుపున మంజూరైన గృహాలను మార్చినెలలోపు నిర్మించుకోవాలని టిడిపి మంత్రాలయం పట్టణ అధ్యక్షులు వరదరాజులు అన్నారు.శనివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ప్రభుత్వం తరుపున మంజూరైన జగనన్న కాలనీ గృహ నిర్మాణాలనుపరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ గృహ నిర్మాణాలను పరిశీలించామన్నారు.జగనన్న కాలనీ గృహాలు,లబ్దిదారుల గృహాలు ఏవైనా మార్చినెలలోపు పూర్తిగా నిర్మించుకొని బిల్లులు పొందాలన్నారు. మండలంలో సుమారు 2076 ప్రభుత్వ గృహాలు మంజూరైనట్లు తెలిపారు.కావున లబ్దిదారులు త్వరితగతిన ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి,మద్రినతానియేలు,శివ,రాజు రఘు,హౌసింగ్ డిఈ లాల్‌కృష్ణయ్య,ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ తదితరులు పాల్గొన్నారు.

# చింతలాయిపల్లె గ్రామంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని చింతలాయిపల్లె గ్రామంలో శనివారం ఎంపిడివో ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వరహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిణి పద్మావతి, డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరెడ్డి, హౌసింగ్ ఏఈ మద్దిలేటి, గ్రామ టీడీసీ సీనియర్ నాయకులు అంబటి జయలక్ష్మిరెడ్డి, అంబటి వివేకానందరెడ్డి మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ సేవా భావాన్ని కలిగి ఉండాలి

**- పేదలకు నిత్యావసర సరుకులు అందజేసిన లయన్స్ క్లబ్ సభ్యులు**

**ఆదోనిటౌన్, సెప్టెంబర్28, ప్రభాతవార్త;** ఆదోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మిత్ర ఎంటర్ ప్రైజస్ జితేంద్ర, లలిత వారి సహకారంతో వారి తల్లి పార్వతమ్మ జ్ఞాపకార్థంగా శనివారం నిరుపేదలకు వివేకానంద సంస్థ ద్వారా బియ్యం, కందిబేడలు, వంటనూనె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్‌లు డాక్టర్ గోపీనాథ్, ప్రసాదరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. పేదలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రతిఒక్కరూ మానవతా దృక్పథంతో పేదలకు సాయం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ధర్మారెడ్డి, కార్యదర్శి శ్రీనాథ్‌గుప్త, శాంత వీరన్న, సభ్యులు వనపరాజు, ప్రకాష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి అండర్-17 కబడ్డీ పోటీలకు విద్యార్థి ఎంపిక

**కౌతాళంరూరల్, సెప్టెంబర్28, ప్రభాతవార్త;** జిల్లా స్థాయి అండర్-17 కబడ్డీ పోటీలకు మండలంలోని నదిచాగి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి కటిక రాజభక్ష ఎంపికయ్యాడని హెచ్‌ఎం పంపాపతిగౌడ తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక పాఠశాలలో విద్యార్థి రాజభక్షను అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్ల రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. విద్యార్థి జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ రాఘవేంద్ర, విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు విద్యార్థిని అభినందించారు.

# బీసీ రాజారెడ్డి చొరవతో ముళ్ల పొదల తొలగింపు

**- ముళ్లపొదలు పిచ్చి మొక్కలతో నిండిపోయిన జూనియర్ కళాశాల ఆవరణం**

**- సమస్యను బీసీ రాజారెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం**

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి చొరవతో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలోని పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తొలగించారు. ఈ మేరకు కళాశాల కాంపౌండ్‌వాల్ ముందు భాగంతోపాటు వెనుక భాగంలో ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు నిండిపోయాయి. ఈ సమస్యను పరిష్కరించాలని కళాశాల ప్రిన్సిపాల్ రాజిక సత్యప్రపూర్ణ, అధ్యాపక బృందం మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని కోరారు. దీంతో వెంటనే స్పందించిన బీసీ రాజారెడ్డి జేసీబీని పంపి కళాశాల ఆవరణంలో గల ముళ్లపొదలను, పిచ్చి మొక్కలను తొలగించే ఏర్పాటు చేశారు. అలాగే బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టి త్వరలోనే కళాశాల రూపురేఖలు మారుస్తామని బీసీ రాజారెడ్డి భరోసానిచ్చారు. సమస్యను తెలిపిన వెంటనే పరిష్కారం చూపిన బీసీ రాజారెడ్డికి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

**- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ ఇందిరారెడ్డి**

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు శనివారం ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కళాశాల అధ్యాపక బృందం ఆహ్వానం మేరకు రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి అక్కడికి చేరుకోగానే కళాశాల అధ్యాపక బృందంతోపాటు విద్యార్థులు పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బీసీ ఇందిరారెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియేట్ ఒక కీలకమైన దశ అన్నారు. ఈ సమయంలో విద్యార్థులు చెడు అలవాట్లకు లోనవ్వకుండా విద్యను క్రమశిక్షణతో అభ్యసించాలన్నారు. ఇంటర్మీడియేట్ పూర్తయిన తరువాత డిగ్రీ మరో ఘట్టమని ఈ సమయంలో విద్యారు ్థలు తమ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకుని అధ్యాపకుల సూచనలను పాటించాలన్నారు. తద్వారా రానున్న కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. అదే విధంగా కొత్తగా చేరిన విద్యార్థిని, విదా ్యర్థులకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో నైతిక విలువలు పాటిస్తూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. దీంతో తమ తల్లిదండ్రులకు, కళాశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెన్నకేశవ స్వామి సన్నిధిలో శుద్ధి పూజలు

**కోడుమూరు,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలోని శ్రీచెన్నకేశవ స్వామి సన్నిధిలో శనివారం స్థానిక వైకాపా శ్రేణులు ఆలయ శుద్ధి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బి.రఘునాథ్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపీ వంద రోజుల ప్రభుత్వ పాలన అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పలకనే రాష్ట్రంలో టీడీపీ నేతలు వైకాపాపై బురదజల్లేందుకు పనిగా పెట్టుకున్నారన్నారని దుయ్యబట్టారు. ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలను అమలుపర్చలేక నేడు తిరుపతి లడ్డు ప్రసాదాలపై రాజకీయం చేస్తున్నారన్నారు. అంతే గాక తమ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై డిక్లరేషన్ పేరుతో తిరుపతి ఆలయంకు రాకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పథకాలపై జాప ్యం చేస్తూ ప్రజలకిచ్చే పథకాలపై కాలయాపన చేసేందుకు టీడీపీ ప్రభుత్వం ఇలాంటి అనవసరమైన వాటిపై రాజకీయాలకు తావిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బి.క్రిష్టారెడ్డి,కోడుమూరు వైకాపా కన్వీనర్ బి.రమేష్ నాయుడు,స్థానిక వైకాపా నాయకులు రవికుమార్‌రెడ్డి,విజయులురెడ్డి,మాదులు,బోయ నాగార్జున,బోయ హనుమంతు,లాయర్ ప్రభాకర్,ఏకాంబరం,ప్రతాప్‌రెడ్డి, రాఘవేంద్ర,శివరాముడు, రవిశంకర్,జగధీష్, ఆకుల రాము,వర్కూరు దుబ్బన్న, హనుమంతు,లింగమయ్య,లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో పూజలు చేసిన వైసీపీ నాయకులు

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని లలిత సుందరేశ్వరస్వామి దేవాలయంలో శనివారం మండల వైసీపీ కన్వీనర్ అంబటి గురివిరెడ్డి ఆధ్వర్యంలో శివాలయంలో పూజలు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని ఆనాటి వైసీపీ ప్రభుత్వం పై ఇప్పటి టీడీపీ ప్రభుత్వం అసత్యారోపణలకు నిరసనగా కొలిమిగుండ్ల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి టెంకాయలు కొట్టి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు పేరం సత్యనారాయణరెడ్డి, న్యాయవాది మహేశ్వరరెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, సత్తిగారి రామిరెడ్డి, నందిపాడు గుర్రెడ్డి, పేరం సూర్యనారాయణరెడ్డి, పోరెడ్డి మనోహర్‌రెడ్డి, కామిని తిమ్మారెడ్డి, కొప్పుల నారాయణరెడ్డి, నీలం కుమార్‌రెడ్డి, ఈడిగ రవికుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలోపు గృహనిర్మాణాలు పూర్తి చేయాలి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** 2025 మార్చిలోపు గృహనిర్మాణాలు పూర్తిచేయాలని ఎంపీడిఓ మేరి, తహశీల్దార్ ఉమారాణి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని గృహాల లేఔట్‌లలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ ఇంచార్జి ఏఈ పాండునాయక్ ఆధ్వర్యంలో గృహనిర్మాణ సంస్థ లబ్దిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 235 గృహాలు మంజూరు కాగ ఇందులో మొదటి లేఔట్ కింద శివపురం, గోకవరం, కొత్తపల్లి, గ్రామాల లబ్దిదారులకు 107 మంజూరు అయ్యాయన్నారు. వారు గృహాలు నిర్మాణాలు త్వరగా అంటే 2025 మార్చి నెలలోపు పూర్తిచేసుకుంటే బిల్లులు మంజూరు అవుతాయని పేర్కొన్నారు. ముందుకు వచ్చిన గృహనిర్మాణ లబ్దిదారులు కొంతమంది నిర్మాణాలు పూర్తిచేసుకున్నారని మరికొన్ని అయా దశల్లో ఉన్నాయన్నారు. వెలుగు ఏపీఎం పుల్లయ్య, ఏపీఓ రేష్మా తదితరులు పాల్గొన్నారు.

# మాకు పదవుల కంటే ప్రజలు ప్రజాసేవనే ముఖ్యం-శిల్పానాగినిరెడ్డి

నంద్యాల, సెప్టెంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి మాకు అంటే శిల్పా వంశానికి పదవుల కంటే ప్రజల వారికి సేవ చేయడమే చాలా ముఖ్యమని పదవులు ఈ రోజు ఉంటాయి రేపు పోతాయి శాశ్వతముగా నిలిచేది ప్రజా సేవనే అని శిల్పా మహిళా బ్యాంకు చైర్మన్ శిల్పానాగినిరెడ్డి అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని శిల్పా సేవ సమితి నందు 200మంది మహిళలకు దాదాపు రూ 30లక్షలు రుణాలను చెక్కుల రూపములో అందియారు. ఈ సందర్భముగా అమె మాట్లా డుతూ శిలా ్ప వంశము ఓడిన గెలిచిన శిల్పా సేవాసమితి కార్యక్రమాలు యదావిది నిర్వహిస్తా మని ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని చెప్పారు.నంద్యాల ప్రజసలకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ నందా ్యలో పండుగ సందర్భముగా





పేద ప్రజలు పండుగను ఘనంగా జరుపుకోవాలని ఈరుణాలు అందిస్తున్నామని చెప్పారు. అదే విదముగా నంద్యాల నియోజక వర్గంలో గత 14 సంవత్సరాల నుండి శిల్పా మహిళా బ్యాంకును నిర్వహించడము జరుగుతుందిని ఎన్నికలో ఓడిన గెలిచిన రాజకీయాలకు కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల అశీస్సులు పొందుతున్నామని చెప్పారు. అలాగే నంద్యాల నియోజక వర్గంలో ఏ రాజకీయ నాయకుడు చేయని విదముగా శిల్పా కుటుంబము సంపాదించిన దానిలో కొంతవరకు నంద్యాల ప్రజల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ న్నారు. చాలా మంది ఎలక్షనులు ఉన్నప్పుడు మాత్రమే సేవా కార్యక్రమాలు నిర్వహించి అయిపోయిన వెంటనే వాటిని ఆపివేయడము జరుగుతుందన్నారు. కాని శిల్పా కుటుంబము నంద్యాల ప్రజలకు శిల్పా సేవా సమితి ద్వారా సేవా కార్యక్రమాలు అందిస్తునే ఉంటామని అక్కడి పేద మధ్యతరగతి ప్రజలకు శిల్పా సేవా చేయడమే మా అంతిమలక్ష్యమన్నారు.ఈకార్యక్రమంలో మహిళా సంఘం డైరెక్టర్ పూర్ణిమ మేనేజరు హరిలీల సేవాసమితి మేనజరు లక్ష్మినారాయణ సహదేవుడు మహిళలు పాల్గొన్నారు.

## అసత్యప్రచారాన్ని మానుకోవాలి

**పాములపాడు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డులో కల్తీ నెయ్యి కలిపారని చేసిన అసత్యప్రచారాన్ని మానుకోవాలని వైసీపీ మండల నాయకులు చౌడయ్య, మండల కో-అప్షన్ సభ్యులు సయ్యద్ మర్తుజా అలి, శివలింగం, బాలునాయక్, జబ్బార్‌లు అన్నారు. శనివారం వైసీపీ అధినేత జగన్ పిలుపుమేరకు పాములపాడులోని చౌడేశ్వరీ అమ్మవారి ఆలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ వైసీపీ నాయకులు పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనలో చేసింది ఏమిలేదని ఆరోపించారు. వాస్తవాలను విస్మరించి తిరుమల లడ్డులో కల్తీనెయ్యి ప్రచారాన్ని అసత్యంగా ప్రచారం చేయడం రాజకీయ ఉద్దేశమేనని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి పేదవాడి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమపార్టీ అధినేత వైయస్ జగన్‌దే అని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, స్వామిదాసు, అంబయ్య, అంకన్న, పుల్లయ్య, కృష్ణ, లింగసా ్వమి, వెంకటేశ్వర్లు, ఉశేన్‌లు పాల్గొన్నారు.

## మన ఇల్లు మన గౌరవంపై అవగాహన

**పాములపాడు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెలిమిల్ల గ్రామంలో మన ఇల్లు, మన గౌరవం కార్యక్రమంపై లబ్ధిదారులకు శనివారం అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి మండల ప్రత్యేక గోపిరత్న, ఎంపీడిఓ గోపి కృష్ణలు హాజరయి మాట్లాడారు. గృహనిర్మాణ లబ్ధిదారులు త్వరి తగతిన నిర్మాణాలు పూర్తిచేసుకోవాలని సూచించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులకు త్వరితగతిన బిల్లులు మంజూరు చేయాలని సూచించారు. పెండింగ్ బిల్లుల మంజూరులో నిర్లక్ష్యం వహించకుండా త్వరగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయాలని అదేశించారు.గ్రామ సర్పంచ్ చంద్రారెడ్డి, ఈఓఆర్డీ గంగాధర్, మాజీ సర ్పంచ్ ఆదినారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లయ తప్పుతున్న హృదయం

**– అంతర్జాతీయ హృదయ దినోత ్సవం సెప్టెంబర్ 29న –డా,జి సందిప్ కుమార్**

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

మారుతున్న జీవనశైలిలో మార్పుల కారణంగా అనేక వ్యాధులతో పాటు యువతలో గుండె సమస్యలు అధికమవుతున్నాయి. ధూమపానం, మధ్యపానం తదితర కారణాల వల్ల ముఖ్యంగా చిన్నవయసుల వారు గుండె పోటుకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఏటా 1.79 కోట్ల మంది ప్రాణాలు కోల్పోతున్నారని నివేదికలు వెల్లడిస్తున్నాయి. వీరందరిలో అవగాహన కల్పించేందుకు ప్రతిసంవత ్సరం సెప్టెంబరు 29న అంతర్జాతీయ హృదయ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ప్రజల్లో అవగాహన తీసుకువస్తున్నారు. గుండెపోటు వచ్చిన వారు తక్షణమే దగ్గరలోని ఆస్పత్రికి వెళ్లి ఈసిజి తీసుకోవాలి. ఇక కొంతమందిలో ఆకస్మాత్తుగా కార్డియాక్ అరెస్ట్ అవుతున్నారు వారికి సిపిఆర్ చేసి వాళ్ళను తాత్కాలికంగా అప్పటికప్పుడు కాపాడగలిగే అవకాశం ఉంది. భారతదేశంలో సాధారణంగా 55-65 ఏళ్ళ మధ్యవారికి ఎక్కువగా గుండెపోటు సంభవిసో ్తంది. ఇంకా చిన్నవయసు వారిలోను కొంద రికి గుండెపోట్లు సర్వసాధారణంగా కనిపిస్తున్నాయి. అలాంటి సమయంలో ఆ చుట్టుపక్కల ఉన్నవారిలో ఎవరైనా సిపిఆర్ చేయడంలో శిక్షణ పొంది వుంటే వారి ప్రాణాలు అప్పటికప్పుడు కాపాడగలరు. ప్రతి కుటుంబంలోను తప్పనిసరిగా కనీసం ఒకరైనా ఈసిపిఆర్ చేయడంలో శిక్షణ పొంది ఉండాలన్నది మా ఆశయం. సిపిఆర్‌ను సరిగా చేయగలగడం, ఏఈడిని ఉపయోగించడం నేర్చుకోవడం చాల ముఖ్యం.

## స్వర్ణాంధ్ర - 2047పై అవగాహన

**పాములపాడు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

విజన్ ఉన్న నాయకులు మన రాష్ట్ర ముఖ ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి స్వర్ణాంధ్ర-2047 కలల సాకార దిశగా మన విద్యార్థులకు వివిధ రంగాల్లో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈపోటీల్లో పాఠశాల స్థాయిలో పూర్తి అయి మండలస్థాయిలో నేడు పాములపాడు జడ్పీహెచ్ స్కూల్ నందు నిర్వహించడం జరిగింది. ఈపోటీలలో వివిధ గ్రామాల నుంచి వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని వారి భావాలను వెలబుచ్చడం జరిగింది. మన రాష్ట్రం స్వర్ణా ంధ్ర దిశగా అడుగులు వేయడానికి పిల్లలు వివిధ పోటీల ద్వారా పాల్గొని విజయం సాధించారు. బి గోపాల్ హెచ్ఎం, మిట్టకందాల టీచర్ సుబ్బయ్య, డి రవి ఎన్ఎస్, శ్రీనివాసులు తెలుగు టీచర్, రవీ ంద్రనాయుడు తదితర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం జరిగింది.

## హక్కులు సాధించుకునేందుకు ఐక్యం కావాలి

**: ఆఖిల భారత యాదవ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షుడు శకునాల శివరామకృష్ణ**

**ఆత్మకూరు, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** యాదవుల హక్కులను సాధించుకునేందుకు అందరు కలసి కట్టుగా ఐక్యంగా ముందుకు వెళ్లాలని ఆఖిల భారత యాదవ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షుడు శకునాల శివరామకృష్ణ తెలిపారు. శనివారం పట్టణంలో ఆత్మకూరు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మన్యం బాలస్వామి యాదవ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆఖిల భారత యాదవ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షుడు మాట్లాడుతూ నేటి సమాజంలో మార్పూ ్ప కోసం ప్రతి ఒక్కరు ఆయా హక్కుల కోసం పోరాటాలు కొనసాగిస్తున్నారని గుర్తు చేశారు. నేటి సమాజంలో మార్పూ కోసం యాదవులంత ఒక తాటిపై రావాలని పిలుపు నిచ్చారు. యాదవ అభ్యూదయం అను నాలెడ్జ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి యాదవుల అభ్యూన్నతికి విశేష కృషి చేస్తున్న సొంప్రకాష్ యాదవ్ సేవలు యనలేనివి అని గుర్తుచేశారు. ఆఖిల భారత యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యాక్షుని నుంచి జాతీయ కార్యనిర్వహక అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల హర్శం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క యాదవులు తమ హక్కుల కోసం ఐక్యంగా కలసి మెలసి ఉంటూ సభ్యత్వ నమోదుకు సహకరించాలని వివరించారు. వివిద మండలాలకు చెందిన యాదవ నాయకులు గాంతి వెంకటరమణ యాదవ్, సీనియర్ పాత్రికేయులు యాదవుల సంక్షేమ సంఘం యువ నాయకులు గుమ్మడాపురం బొల్లు ప్రసాద్, బాబుయాదవ్, కొక్కెరంచ గ్రామ పంచాయతీ వైస్ ప్రసిడెంట్ కరిముల్లా యాదవ్, ఎర్రం పెద్ద వెంకటేశ్వర్లుయాదవ్, పలు గ్రామాల యాదవులు, తదితరులు పాల్గోన్నారు.

## పురపాలక సంఘానికి పార్కును ఏర్పాటు చేయాలి

**: నంద్యాల జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం**

**ఆత్మకూరు, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** ఎన్నో సంవత్సరాల నుండి పట్టణ ప్రజలకు విశ్రాంతి ఉద్యోగులకు, చిన్న పిల్లలకు ఆట విడుపు కొనసాగించేందుకు పట్టణ ప్రజలకు ఎన్నో ఏళ్లుగా పార్కు ఏర్పాటు కోసం అధికారుల సహకారంతో ఎదురు చూస్తున్న పట్టణ ప్రజలకు పార్కును ఏర్పాటు చేయాలని శనివారం పట్టణంలోని చక్రం హోటల్ సమీపంలో ప్రభుత్వ లేవుట్లలో మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమానికి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి హజరైయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన సామాజికవేత్త టిడిపి మైనార్టీ నాయకుడు మోటర్ షఫివుల్లా పార్కు స్థలం కేటాయించి పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతవరణాన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారికి వినతి పత్రం అందజేశారు. అధికారుల సమక్షంలో వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ త్వరలోనే ఆత్మకూరు ప్రజలకు పార్కు స్థలం కేటాయించేందుకు మున్సిపల్ అధికారులతో ప్రణాళికలు సిద్దం చేపిస్తామని జిల్లా కలెక్టర్ రాజకుమారి మోటర్ షఫివుల్లా భరోసా కల్పించారు. వీరితో పాటు టిడిపి నాయకులు శాలిపైల్వాన్, నూర్‌బేగ్, తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే వైఖరిపై భగ్గు మంటున్న టీడీపీ శ్రేణులు

**– టీడీపీ మహిళా నేత కోట్ల కవితమ్మ**

**కోడుమూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** కోడుమూరు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీలో నెలకొన్న గ్రూపు రాజకీయాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ప్రభుత్వ పరంగా నిర్వహించే కార్యక్రమాలకు స్థానిక శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి ఒక వర్గానికి చెందిన వారికి మాత్రమే సమాచారం ఇవ్వడంపై ఇక్కడున్న మరో వర్గంలోని టీడీపీ శ్రేణులంతా భగ్గుమంటున్నారు. అంతే గాక ఎన్నికల ముందు వైసీపీ నుంచి టీడీపీలో చేరిన నాయకులను కూడా దూరంగా పెట్టుతున్నారని బలరామ్ ఆరోపణలు గుప్పియ్యడం శోచనీయం. రాష్ట్రంలో ప్రభుత్వం వచ్చి వంద రోజులకే గ్రూపు రాజకీయాలు పొడలు చూపడం గమనార్హం. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జర గాల్సిన ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమాలు కొన్ని చోట్ల మొక్కుబడిగా కూడా సాగడం లేదనేది సర్వత్రావ్యక్తం అవుతోంది. కాగా వర్గ రాజకీయాలకు తావివ్వకూడదని అందరినీ కలుపుకొని ప్రభుత్వం అందించే పథకాలు,పల్లెల అభివృద్ధికి బాసటగా నిలువడమే గాక పార్టీ మనుగడకు ఎక్కడా దెబ్బతీయకుండా అందరూ ఒకే మాట ఒకే బాసటగా నిలువాలనే సందేశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరుచూ నిర్వహించే పార్టీ కార్యక్రమాలపై శ్రేణులకు దిశ నిర్దేశాలను ఇస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఉన్న మంత్రులు,శాసన సభ్యులు,ఎమ్మెల్సీలు, నామినేటేడ్ స్థానాలను పొందిన నేతలంతా కూడా టీడీపీ నాయకులు,కార్యకర్తలకు చేదోడు వాదోడుగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశిస్తున్న విషయం తెలిసిందే... అయితే అధినేత ఆదేశాలు కోడుమూరు నియోజకవర్గంలో ఎక్కడా కూడా అమలు కావడం లేదనేది స్పష్టమవుతోంది. ఇలాంటి గ్రూపు రాజకీయాల మూలంగా ప్రభుత్వ పరంగా నిర్వహించే కార్యక్రమాలకు ఒక వర్గంకు చెందిన తెలుగు దేశం పార్టీ నాయకులు,కార్యకర్తలంతా దూరంగా ఉండాల్సి వస్తోందన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

## తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తి ఉంటే డిక్లరేషన్ ఎందుకివ్వరు

**– టిడిపి బీసి విభాగం రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి**

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి కలియుగ ప్రత్యక్షదైవం తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామిపై భక్తి ఉంటే తిరుమల శ్రీవారి ఆలయంలోకి ప్రవేశించేముందు హిందూ సాంప్రదాయాలకు అనుగుణంగా జగన్‌మోహన్‌రెడ్డి డిక్లరేషన్ ఎందుకివ్వలేదని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాలకవీటి విజయకుమార్ సూటిగా ప్రశ్నించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ హిందువులన్న హిందూ సాంప్రదాయాలపై అపారమైన నమ్మకం, భక్తి ఉంటే ఎందుకు హిందువులు పవిత్రంగా భావించే లడ్డులో కల్తీనెయ్యి ఎలా ఉపయోగించారంటూ జగన్ తీరుపై మండిపడ్డారు. గతంలో తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, సోనియాగాంధీ డిక్లరేషన్ ఇచ్చి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారని గుర్తుచేశారు. నీవు, నీ నాయకులు శ్రీమన్నారాయణునికి చేసిన ద్రోహానికి నువ్వు దేశ ప్రజలకు బహిరంగ క్షమాపన చెప్పాలని లేనిపక్షంలో నిన్ను ఏవరు క్షమించే ప్రసక్తిలేదని ఇది గుర్తుపెట్టుకో జగన్ అంటూ బీసీ నేత వియజకుమార్ తెలియజేశారు.

## రాజకీయ దురుద్దేశంతోనే తిరుపతి లడ్డూపై చంద్రబాబు అసత్య ప్రచారం

**పెద్దకడుబూరు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** హిందువుల ఆరాధ్యదైవం ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్దిగాంచిన తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డూపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజకీయ దురుద్దేశంతోనే అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాడని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి,మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి,మాజీ రోడ్డు డెవలప్‌మెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డిలు విమర్శించారు. మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా వైసిపి నాయకులు దేవాలయాల్లో పూజలు చేస్తూ చంద్రబాబు లడ్డూపై చేసిన వ్యాఖ్యలకు నిరసన తెలిపారు. శనివారం మండల పరిధిలో తారాపురం శ్రీ గిడ్డాంజనేయ స్వామి ఆలయంలో మండల వైసిపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి వందరోజులైనా చంద్రబాబునాయుడు ఒక్క హామీ అమలు చేయకుండ ఇలా దేవుళ్లపై పడి రాజకీయం చేయడం ఏమిటని ప్రశ్నించారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా తిరుపతి లడ్డూ ప్రతిష్టను దిగజార్చేలా ఒక ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి దిగజారి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. లడ్డూపై కల్తీ జరిగివుంటే ఆధారాలు బయటపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరు ఏ మతాన్ని అయినా స్వీకరించవచ్చని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తిరుపతి పర్యటనను టిడిపి,బిజెపి,జనసేన నాయకులు అడ్డుకోవడం రాష్ట్రంలో రాక్షసపాలన నడుస్తుంది అనడానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా చంద్రబాబుకి దేవుడు మంచి బుద్ది ప్రసాదించి రాష్ట్రాన్ని మంచిగా పరిపాలించాలని పూజలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రవిచంద్రారెడ్డి,దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి,పూజారి ఈరన్న,ముక్కరన్న,అర్లప్ప,జాముమూకయ్య,రాజశేఖర్‌రెడ్డి,మూకరెడ్డి, జాము అంజినయ్య,హనుమంతు,ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి గుడిలో పూజలు చేసిన వైసిపి నాయకులు

**నందికొట్కూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** తిరుమల పవిత్రతను,లడ్డు ప్రసాదం విశిష్టతను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అపవిత్రం చేశాడని పాప ప్రక్షాళన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్న కార్యక్రమాలలో భాగంగా బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదేశాల మేరకు నందికొట్కూరు నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త డాక్టర్.దారా సుధీర్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం రాష్ట్ర వైసిపి ఇచ్చిన పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో డా.దారా సుధీర్ మాట్లాడుతు కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదంపై నిరాదారణ ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి మాటను నిరసిస్తూ అమ్మవారి ఆలయంలో పూజలు చేశామని, రాజకీయం కోసం మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి పై చేసిన ఆరోపణలు సమంజసం కాదని, పూటకో మాట మారుస్తూ డిక్లరేషన్ పేరుతో అడ్డుకోవడం దారుణమని దీనిపై ప్రజలకు చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. జెడ్పీటిసిలు యుగంధర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, సోముల సుధాకర్‌రెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షుడు మన్సూర్, మండల కన్వీనర్లు లోకేశ్వర్‌రెడ్డి, మచ్చ నాగరాజు, పుల్యాల నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రమేష్‌నాయుడు, నాగార్జునరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ తులసిరెడ్డి, మండ్లెం రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

**నందికొట్కూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవా స్వచ్ఛభారత్ పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు తాము ఆరోగ్యంగా ఉంటూ యుట్టూ ఉండే సమాజాన్ని కూడా ఆరోగ్యవంతంగా ఉండేలా చేయడం భాధ్యతగా తీసుకొని సమాజాభివృద్ధికి పాటుపడాలని ఆమె తెలిపారు. ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ ఖాజాహుస్సేన్ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం 2014లో న్యూఢిల్లీలో రాజ్ఘాట్ నుండి స్వచ్ఛభారత్ అనేటటువంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని ప్రారంభించారని అందులో భాగంగా స్వచ్ఛతాహి సేవా, స్వభావ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత అనే నినాదంతో మన కళాశాలలో మన కార్యాలయంలో మన పరిసరాల పరిశుభ్రత చేసి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ మార్చే గురుతర భాధ్యత విద్యార్థినీ విద్యార్థులపై ఉందని ఆయన తెలిపారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.ఆర్.రఘుపతిరెడ్డి, డా.బి.పరిమళాదేవి, డా.అన్వర్‌హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు కొర్రలతో పౌష్టికాహారం శ్రేయస్కరం

**నందికొట్కూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** అంగన్వాడీ చిన్నారులకు ఇచ్చే పౌష్టికాహారంలో భాగంగా కొర్రలతో చేసిన ఆహారం చిన్నారులకు ఎంతో శ్రేయస్కరమని కేంద్ర గిడ్డంగుల సంస్థ మేనేజర్ గంగాధర్‌రావు తెలిపారు. శనివారం పోషన్ మహ (పోషకాహార అవగాహన మాసం) కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 27వ అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు పౌష్టికాహారం ఇచ్చే కొర్రలు, సజ్జలు, ఉదెలు, బెల్లం, మినపగుండ్లు, చక్కెర, కె.జి.చొప్పున అందజేసి వారి సమక్షంలోనే చిన్నారులకు కేంద్ర నిర్వాహకులు వండి చిన్నారులకు తినిపించారు. కోదండ,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాపులదొడ్డిలో వైఎస్సార్ విగ్రహం ధ్వంసం

**పెద్దకడుబూరు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని బాపులదొడ్డి ప్రవేశ ద్వారంలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు నిలువెత్తు విగ్రహాన్ని పెకిలించి ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న మండల వైసిపి నాయకులు పురుషోత్తంరెడ్డి,రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిల ఆద్వర్యంలో ఆయా గ్రామాల వైసిపి నాయకులు సంఘటన స్థలాన్ని పరిశీలించి అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నిరంజన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ విగ్రహాలపై దాడి చేయడం పిరికిపంద చర్య అని ఎంతోమంది పేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి జీవితాలను మార్చిన మహానుభావుడు వైఎస్సార్ అని అలాంటివ్యక్తి విగ్రహంపై దాడి జరగడం దురదృష్టకరమన్నారు. దాడి చేసిన వారిని వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాపులదొడ్డి గ్రామ సర్పంచ్ చిన్న మహదేవ,ఎంపిటిసి సభ్యులు భర్త మహదేవప్ప,పీకలబెట్ట వైసిపి నాయకులు మూకరెడ్డి,వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ రేబిస్ దినోత్సవం

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:**

ప్రపంచ రేబిస్ దినోత ్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా.ఎల్ భాస్కర్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి ప్రభుత్వ సర్వజన వైద్యశాల వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం గోడ పత్రికను విడుదల చేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ కి.శే.లూయిస్ ప్యాస్చర్ అనే శాస్త్రవేత్త వర్ధంతిని పురస్కరించుకొని రేబిస్ వ్యాక్సిన్‌ను కనుగొనందుకు గుర్తింపుగా ప్రతి సంవత ్సరం సెప్టెంబర్ 28ని ప్రపంచ రేబిస్ దినోత ్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేబిస్ జంతువుల నుండి మనష్యులకు రాబ్డో అనే వైరస్ ద్వారా వ్యాపించే ప్రమాదకరమైన వ్యాధి. ముఖ్యంగా కుక్కలు, కోతులు వంటి పెంపుడు జంతువుల నుండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాటికి ముందస్తు వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డా.నాగప్రసాద్‌బాబు, పిఓ ఆర్‌బిఎస్‌కె హేమలత, ఎస్ఓ హేమసుందరం, ఏపీ డెమియాలజిస్టు వేణుగోపాల్, డిప్యూటి డెమో చ ంద్రశేఖర్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషి చేసిన ఎన్ఆర్ఐ గోరంట్ల వాసుబాబు

**ఆలూరు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఎన్ఆర్ఐ గోరంట్ల వాసుబాబు సేవలు అమోఘమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే కె రామకృష్ణ,ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌లు అన్నారు. శనివారం ఆలూరు మండలంలోని ఆదిఆంధ్ర పాఠశాల,మొలగవల్లి మరియు బాలికల ఉన్నత పాఠశాల ఈ రెండు పాఠశాలలకు వివిధ రకాలైనటువంటి బోధన అభ్యసన పరికరాలను గ్రామ సర్పంచ్ మోహన్‌రాజు,సిపిఐ నాయకులు భూపేష్ ఆధ్వర్యంలో పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే కె రామకృష్ణ,ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌లతో పాటు టిడిపి మండల కన్వినర్ అశోక్ యాదవ్,ఎంఈఓలు కోమలదేవి, చిరంజీవిరెడ్డి,ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి బంటనహాల్ నాగరాజు,విద్యాకమిటీ చైర్మన్ రాజులు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఈ బోధన అభ్యసన పరికరాలు పిల్లలకు అభ్యసనలో సులభంగా అర్థం కావడానికి మరియు త్వరగా నేర్చుకోవడానికి ఉపయోగపడే పరికరాలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ పరికరాలను ఉపయోగిస్తూ పాఠ్యాంశాన్ని బోధిస్తే పిల్లలు త్వరగా అర్థం చేసుకోవడంతో పాటు అవగాహన చేసుకోవడానికి ఉపయోగం ఉంటుందన్నారు. విద్యార్థులు కూడా కష్టపడి కాకుండ ఇష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ గోరంట్ల వాసుబాబును శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. అలాగే విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య,మండల కార్యదర్శి రామాంజనేయులు,రైతుసంఘం అధ్యక్షుడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**చిప్పగిరి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త**

మండలంలోని నగరడోన గ్రామంలో పొలాలను శాస్త్రవేత్తలు రాఘవేంద్ర,డిఆర్‌సి ఏడిఏ వెంకటేశ్వర్లు,ఏడిఏ సునీత పొలం పంటలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. శనివారం చిప్పగిరి వ్యవసాయాధికారి జయలక్ష్మి ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని ఫుడ్ అండ్ న్యూట్రిషన్ సెక్యూరిటీ మిషన్ నిపుణులతో కలిసి క్షేత్రస్థాయి సందర్శన నిపుణులతో కలిసి పరిశీలించారు. కొర్రలు,సద్దలు,జొన్న వంటి వాటికి తెగుళ్ల నివారణకు ఏఏ మందులు వాడాలో అవగాహన కల్పించారు. సేంద్రీయ ఎరువులు,మట్టి నమూనాలు,పంట మార్పిడి వల్ల అధిక దిగుబడి సాధించవచ్చునని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం పంట మార్పిడితోనే దిగుబడి పెరుగుతుందని శాస్త్రవేత్తలు తెలియజే శారు. రైతుల సలహా,సూచనల మేరకు ఎక్కువ దిగుబడి పొంది లాభాలను పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు సునీత,రంగస్వామి,కుమార్,రైతులు తదితరులు పాల్గొనా ్నరు.

## భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం

**మంత్రాలయం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** విప్లవవీరుడు భగత్‌సింగ్ ఆశయాలను తప్పకుండా కొనసాగిస్తామని ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ నాయకులు థామస్,రాజులు అన్నారు.శనివారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో భగత్‌సింగ్ 117వ జయంతి వేడుకలను మండల విద్యాధికారి మొయినుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధైర్యానికి ప్రతీక భగత్‌సింగ్ అన్నారు.ఈ విప్లవవీరుడి పేరులేకుండా భారత స్వాతంత్ర్య పోరాట చరిత్ర లేదన్నారు.కావున యువత భగత్‌సింగ్ ఆశయాలనుఅలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు అరుణ ఆచారి,వీరేష్,నవీన్,శిరీష,మహాలక్ష్మి,మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## రెబీస్ 100 శాతం ప్రాణాంతకం వ్యాధి

**నంద్యాల, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** రాబీస్ 100 శాతం ప్రాణాంతకం వ్యాధి అని కానీ దానిని నివారించ వచ్చునని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.ఆర్.వెంకటరమణ తెలిపారు. శనివారం జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి డా.ఆర్.వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రపంచ రెబీస్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా డాక్టర్లు మాట్లాడుతు ప్రతి ఏటా ప్రపంచ రెబీస్ డే సెప్టెంబర్ 28న జరుపబడుతుందని, ప్రపంచ ఆరోగ్య సంస్థ 2024సంవత్సరం థీమ్: బ్రేకింగ్ రెబీస్ బౌన్డరీస్ అని నిర్ణయించిందని కుక్కల వలన రెబీస్ మరణములు సున్న గా చేయడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ 2030 సంవత్సరానికి పిలుపునిచ్చిందన్నారు. ఇది నెరవేరడానికి ప్రభుత్వ ఆరోగ్య సంస్థలు, పశు వైద్య విభాగాలు మరియు కమ్యూనిటీ విభాగాలుపరస్పరం కలిసి కట్టుగా సేవలు అంధించుకుంటూ రెబీస్ వ్యాధిని నిర్మూలించాలని ఆరు తెలిపారు.రాబీస్ వ్యాధి కుక్క 97శాతం, పిల్లి 2 శాతం, అడవి జంతువులు 1 శాతం సంఘంఓ కుక్క కాటు ప్రమాదానికి గురి అయినవారు ఎటువంటి భయాంధోళనకు లోను కాకుండా వెంటనే పంపు నీరు దగ్గర సబ్బుతో కుక్క కరిచిన చోట శుభ్రంగా 10 నుంచి 15 నిమిషాల పాటు కడగాలి అనంతరం వెంటనే దగ్గరలో ఉన్న వైద్యశాలను సంధ్రించి రాబీస్ వ్యాక్సీన్ వేయించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డా.జగదీష్‌చంద్రారెడ్డి, డా.కాంతారావ్‌న ాయక్, డా.అశిరిఫ్‌ఆలీ, డా.శ్రీజ, డా.ప్రసన్నలక్ష్మీ, డా.భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

## రూ.8లక్షల70వేలు పలికిన కుంకనూరు పంచాయతీ దినసరి కూరగాయల మార్కెట్ వేలం

**దేవనకొండ, సెప్టెంబరు 28, ప్రభాతవార్త**

మండల పరిధిలోని కుంకనూరు గ్రామ పంచాయతీ దినసరి కూరగాయల మార్కెట్ వేలంపాట ఈఓపిఆర్ అండ్ ఆర్‌డి సూర్యనారాయణ,గ్రామ సర్పంచ్ వీరమ్మ,పంచాయతీ సెక్రటరీ శివ,శంకర్‌సింగ్‌ల ఆధ్వర్యంలో గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర 2024-25 సంవత్సరానికి సంబంధించి వేలంపాట నిర్వహించగా రూ.8లక్షల70వేలు పలికింది. వేలంపాటలో 5మంది పాల్గొనగా అందులో వై శ్రీనివాసులు అను వ్యక్తి హెచ్చు పాటదారునిగా నిలిచి వేలంపాట దక్కించుకున్నాడు. గత ఏడాది రూ.5లక్షలకు పాడగా ఈ ఏడాది రూ.8లక్షల70వేలు పాట పలికినట్లు వారు తెలియజేశారు.

## భగత్‌సింగ్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

**:- డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మైన**

**ఆలూరు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** భగత్‌సింగ్ ఆశయ సాధన కోసం కృషి చేద్దామని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మైన అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 117వ జయంతిని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గోవర్ధన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మైనా మాట్లాడుతూ భగత్‌సింగ్ 1907 సెప్టెంబరు 28న లాయల్పూర్ జిల్లా బంగా గ్రామంలో జన్మించారన్నారు. భగత్ సింగ్ లాల లజపతిరాయి,మహాత్మగాంధీ పిలుపులను అందుకుని భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. ఏడేళ్ల వయసులో గద్దర్ వీరుడైన కర్తర్‌సింగ్‌ని బ్రిటీష్ పోలీసులు అరెస్టు చేస్తే వాళ్ల చిన్నమ్మకు ధైర్యం చెప్పాడన్నారు. భగత్‌సింగ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక విప్లవ పోరాటాలను,గ్రంధాలను అధ్యయనం చేసి టెర్రరిజం నుండి మార్క్సిజం వైపు,అస్తికం నుండి నాస్తికం వైపు మారారని తెలిపారు. భగత్‌సింగ్ నౌజవాన్ భారత సభ,హిందుస్తాన్ సోషలిస్టు రిపబ్లికం ఆర్మీ అసోసియేషన్ పేరుతో ఆనాటి విద్యార్థులు,యువకులను స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనేలా చేశారని తెలిపారు. నేడు భగత్‌సింగ్ కోరుకున్న సమసమాజం కాకుండ మతోన్మాద రాజ్యం రావడం ఇలాంటి తరుణంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ తరుణంలో యువకులు,విద్యార్థులు శాస్త్రీయ విద్యావిధానం కోసం శాస్త్రీయబద్ధంగా బ్రతకడం కోసం మతోన్మాదానికి,మూఢత్వానికి వ్యతిరేకంగా పోరాడినప్పుడే భగత్‌సింగ్‌కు నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కృపాకర్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గిరిమూర్తి,బసవరాజు,అకీర,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడుని విమర్శించే అర్హత విరుపాక్షికి లేదు..!

**:- వీరభద్రగౌడ్‌తోనే అభివృద్ధి సాధ్యం :- దేగలహాల్ సర్పంచ్ ఉమ్మనేబాద్ నీలకంఠ**

**చిప్పగిరి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** తిరుపతి పవిత్ర దేవస్థానం లడ్డులో కలిపే నెయ్యిలో కల్తీ ఉందని చంద్రబాబునాయుడు పేర్కొంటుంటే నిజాలు ఎక్కడ బయటపడతాయని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పేర్కొనడం,ముఖ్యమంత్రి చంద్రబాబు స్థాయి కాదని దేగలహాల్ గ్రామ సర్పంచ్ నీలకంఠ విరుపాక్షికి హితువు పలికారు. శనివారం చిప్పగిరిలో విలేకర్ల సమావేశంలో దేగలహాల్ సర్పంచ్ నీలకంఠ మాట్లాడుతూ విరుపాక్షి స్థాయి ఏది చంద్రబాబునాయుడు స్థాయి ఏది నక్కకి నాగలోకానికి అన్న చందంగా వీరి స్థాయి ఉందని పేర్కొన్నారు. అభివృద్ధి చెందాలంటే వీరభద్రగౌడ్‌తోనే సాధ్యమన్నారు. ఎమ్మెల్యే విరుపాక్షి ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఎమ్మెల్యే విరుపాక్షి పదేపదే ముఖ్యమంత్రిని విమర్శించడం మానుకోవాలని పేర్కొన్నారు.

## మన ఇల్లు-మన గౌరవం కరపత్రాలు విడుదల

**:- హౌసింగ్ మండల ఇంచార్జ్ ఏఈ భవ్య**

**చిప్పగిరి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశానుసారం శనివారం మన ఇల్లు-మన గౌరవం కరపత్రాలను హౌసింగ్ మండల ఇంచార్ ్జ ఏఈ భవ్య ఆధ్వర్యంలో విడుదల చేశారు. చిప్పగిరి, రామదుర్గం,బెల్డోన,నంచర్ల,నగరడోన,బంటనహాల్ గ్రామాల్లో లబ్ధిదారులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. చిప్పగిరి మండలంలోని లేఔట్లకు సంబంధించి లబ్ధిదారుల మీటింగ్ ఏర్పాటు చేశారు. లేఔట్ స్పెషల్ అధికారులు పాల్గొన్నారు. ఇందులో హౌసింగ్ ఏఈ,ఎంఐసి,వర్క్ ఇన్‌స్పెక్టర్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,సచివాలయ ఉద్యోగులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,వెలుగు,హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొని సమావేశం అనంతరం లేఔట్ స్పెషల్ ఆఫీసర్‌తో పాటు అందరు కూడా లేఔట్‌ను సందర్శించారు. లబ్ధిదారులకు మార్చి 2025నాటికి తమ ఇళ్లను పూర్తి చేసుకుంటామని అధికారులకు తెలియజేశారు.

## పురుషోత్తంరెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయం

**:- అగ్ని ప్రమాద కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటాం**

**పెద్దకడుబూరు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన అగ్నిప్రమాద బాధితుడు మంచోది శాంతిరాజు కుటుంబానికి వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయం చేశారు. అలాగే దొడ్డిమేకల గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ ఆచారి రూ.2వేలు ఆర్థిక సహాయం చేశారు. శనివారం సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులకు నగదును అందచేశారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో శాంతిరాజు కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని అలాగే ప్రభుత్వం నుండి వచ్చే వాటిని త్వరగా వచ్చే విదంగా తమవంతు కృషి చేస్తామని బాధిత కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామ్మోహన్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,ముక్కరన్న,అర్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం

**బనగానపల్లె, సెప్టెంబర్28, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎంపిడివో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపిడివో నాగరాజు ఆధ్వర్యంలో ఎంపిపి మానసవీణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలు చదివి సభకు వినిపించారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ వెలుగు ఏపీవో అడ్డాకుల శ్రీనివాసులు తమ శాఖ ప్రగతి నివేదికను సభలో చదివి వినిపించారు. అలాగే హౌసింగ్ డీఈ కృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లను పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం మన ఇల్లు మన గౌరవం అనే కార్య క్రమం ద్వారా అసంపూర్తిగా నిలిచిపోయిన ఇళ్లను పూర్తి చేసుకునే విధంగా సంబంధిత అధికారులు లబ్దిదారులకు అవగాహన కల్పించాలని సూచించారన్నారు. అలాగే ఐసీడీఎస్ సీడీపీవో ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ మండలస్థాయిలో పౌష్టికాహారం మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాల గురించి గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అలాగే గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు, చిన్న పిల్లలకు అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ




కార్యక్రమంలో స్పెషలాఫీసర్ సుబ్బారెడ్డి, తహసీల్దార్ నారాయణరెడ్డి, పీహెచ్‌సీ డాక్టర్ మౌనిక, ఏపీవో శ్రీనివాసులు, ఏఈ రమణ, మహేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, విద్యుత్ ఏఈ శ్రీనివాసులు, గర్జప్ప, పశువైద్యులు, విద్యాశాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి, మండలంలోని అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు, జెడ్పీటీసీ, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం మార్పును వ్యతిరేకించిన మెజార్టీ సభ్యులు

**-రూ. 9, కోట్లు ఏమిటికి ఖర్చు చేసారో చెప్పాలి**

**నందికొట్కూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కార్యాలయాన్ని ఊరిబయటికి మార్చడం వద్దని పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని కావున మార్పు నిర్ణయాన్ని ఉపసంహ్మరించుకోవాలని మెజార్టీ కౌన్సిల్ సభ్యులు తీర్మానం కాపీని కమీషనర్ బేబి కి అందజేశారు. శనివారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే కౌన్సిలర్ జాకీర్ ఆధ్వర్యంలో మెజార్టీ సభ్యులు అభివృద్ధి పనులపై ఇచ్చిన అజెండాలోని అంశాలను వెంటనే అమోదించాలని, అలాగే కార్యాలయంలో జనరల్ ఫండ్ ఎంత వుందని, విధ్యుత్ బకాయి ఎంత, అలాగే ప్రత్యేక నిధులు రూ.9 కోట్లు దేనికి ఖర్చు పెట్టారో తెలపాలని ఒక వర్గం సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో కమీషనర్ బేబి మాట్లాడుతు తాను ఇటీవలే భాధ్యతలు తీసుకున్నానని ప్రస్తుతం జనరల్ ఫండ్ రూ. 1.79 కోట్లు ఉన్నాయని, విధ్యుత్ పాత బకాయి రూ.కోటి ఉందని, కార్మీకుల వేతనాలు ఒక నెల మాత్రమే పెండింగ్‌లో ఉందని కమీషనర్ సభ్యులకు సమాధానం ఇచ్చారు. ఏదిఏమైన మెజార్టీ సభ్యులు ఇచ్చిన అంశాలను టేబుల్ ఐటమ్‌గా మోదించాలని సభ్యులు పట్టుబట్టారు. దీంతో చైర్మన్ మాట్లాడుతు కొన్ని పనులు పూర్తి అయినందున బిల్లులు ఇవ్వడం జరిగిందని, అధికారులు పట్టణంలో ఇంకా రావలసిన పన్నులను, అలాగే పట్టణంలోని



షాపింగ్ కాంప్లెక్స్‌లు, భవనాలు అనుమతులు పొందిన దానికంటే ఎక్కువగా నిర్మాణాలు చేశారని దీనిపై అధికారులు దృష్టిసారించి నిధులు పెంచుకోవాలని తెలిపారు. 16వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ రవూఫ్ మాట్లాడుతు పట్టణంలో పారిశుధ్యం లోపించిందని విషజ్వరాలు వస్తున్నాయని, అభివృద్ధి పనులు కొన్ని వార్డులకు పరిమితం కాకుండా పట్టణమంత చేపట్టాలని ఆయన సూచించారు. 12వ వార్డు కౌన్సిలర్ మాట్లాడు తుండగా కొంత గంధరగోళ పరిస్థితి నెలకొనడంతో సభను ముగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, మున్సిపల్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# కోడుమూరులో స్కూల్ గేమ్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కోడుమూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ః** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్కూల్ గేమ్స్ కార్యక్రమాలల్లో భాగంగా శనివారం కోడుమూరులో నిర్వహించిన స్కూల్ గేమ్స్‌ను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమన్నారు. అందుకే ప్రతి విద్యార్థి క్రీడాలల్లో రాణించాలన్నారు. క్రీడల వల్ల విద్యార్థులకు ఉన్నత చదువులకు,ఉద్యోగ అవకాశాలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. అనంతరం ఇక్కడ జరిగిన క్రీడల్లో ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి కబాడీ,వాలీబాల్ ఆటలాడారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు నిర్వహించే ఆటల పోటీలకు నియోజకవర్గంలోని కోడుమూరు,గూడూరు, సి.బెళగల్ మండలా్లలోని ఆయా గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఇక్కడ నిర్వహించిన కబాడీ,చెస్,షెటిల్,వాలీబాల్,ఖోఖో పోటీలల్లో పాల్గొన్న విద్యార్థులు గెలుపు కోసం వారి ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. మండల స్థాయిలో గెలుపొందిన విజేతలు,తాలుకా స్థాయిలో నిర్వహించిన పోటీలల్లో పాల్గొన్నారని కోడుమూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సురే ంద్ర నాయుడు తెలిపారు. ఇక్కడ గెలిచిన విజేతలు త్వరలో జిల్లా స్థాయిలో జరిగే పోటీలల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తైమూరు భాష,గాజుల క్రిష్ణమోహన్,ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, వెంకట రాముడు, రాజు,మహేష్,మహమ్మద్ రఫీ,కిశోర్,లక్ష్మీదేవి,స్థానిక టీడీపీ నాయకులు కె.యి మల్లికార్జున గౌడ్, ఇ.రవీంద్రగౌడ్, బలరాముడు,గంగాధర్ నాయుడు,ఎల్లప్ప నాయుడు,పాల్యకుర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వానికి.. ప్రజలే బుద్ధి చెబుతారు..!

**– ఆలూరు ఎమ్మెల్యే బుసేని విరుపాక్షి**

**ఆలూరు,సెప్టెంబరు 28,ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారని ఆలూరు ఎమ్మెల్యే బుసేని విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా శనివారం వైసిపి అధినేత,మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేసిన చంద్రబాబు పాపానికి ప్రక్షాళన కోరుతూ ఆలూరు నిఇయోజకవర్గ ఎమ్మెల్యే విరుపాక్షి ఆలూరు పట్టణంలో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయం మరియు శ్రీ బెలగుండ ఆంజనేయస్వామి ఆలయాల్లో ఆలూరు నియోజకవర్గంలోని 6మండలాల్లో ఉన్న వైకాపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు,జడ్‌పిటిసిలు,సర్పంచ్‌లు,ఎంపిపిలతో కలిసి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న రాజకీయాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. వందరోజుల పాలన అట్టర్‌ప్లాప్ కావడంతో ఏమి చేయలేకపోయారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వామి



వారు మంచి బుద్ధి ప్రసాదించాలని స్వార్థ రాజకీయాలకు శ్రీవారిని వాడుకోవడం దుర్మార్గకరమన్నారు. రాష్ట్రంలో మత కలహాలు సృష్టించాలనుకోవడం చాలా బాధాకరమన్నారు. చంద్రబాబు పాలనలో వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామి వారి ఆగ్రహం ప్రజలపై పడకూడదనే ప్రత్యేక పూజలని పక్కదారి పట్టించేందుకే అపవిత్రం అంటూ ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు జడ్‌పిటిసి ఏరూరు శేఖర్,చిప్పగిరి మండల కన్వినర్ మారయ్య,దేవనకొండ జడ్‌పిటిసి కిట్టు,ఆలూరు ఎంపిపి రంగమ్మ తనయుడు వీరేష్,హొళగుంద మండల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప,నాయకులు వీరేష్,రాజు,వైకాపా నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో క్విక్ రియాక్షన్ టీం ఏర్పాటు

**– జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల,సెప్టెంబర్ 28,ప్రభాతవార్త:** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరనివారణే లక్ష్యంగా క్విక్ రియాక్షన్ ఏర్పాటు చేసినట్లుగా జిలా ఎస్పీ ఆదిరాణా సింగ్ రాణా తెలిపారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు జిలల్లాలో కొంత మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకొని వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి వృతి ఓత నైపుణ్యాన్ని పెంపొంధించడంతో పాటు యోగా మార్షల్ ఆర్ట్స్, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన చర్యలు మరియు దేహాదారుడ్యం పై శ్రద్ధ తీసుకునేలా శిక్షణ ఇచ్చి ప్రతి సబ్ డివిజన్‌కి 10 మంది చొప్పున నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. వీరు సబ్‌డివిజన్ హెడ్ క్వాటర్స్‌లో ఉంటూ స్పెషల్ పార్టీ ఎక్విప్మెంట్ ధరించి ఏదైన అనుకోని సంఘటనలు జరిగినప్పుడు శాంతి పరిరక్షణలో ముందు ఉండే లాగునశిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈ శిక్షణలో వారికి సెల్ఫ్‌డిఫెన్స్ టెక్నిక్స్ యోగ సర్క్యూట్ ట్రైనింగ్, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వర్థించేలా శిక్షణ ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి సి.ఐ. విజయబాస్కర్, ఏలీషావలి, మోహన్‌రెడ్డి, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ ఆదినారాయణ, మంజునాథ్, శ్రీనువాసులు, దాదాపీరా తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీలు బాగా చదువుకుని లక్ష్యాలను సాధించాలి

**; సీఐ గంటా సుబ్బారావు**



**ఆదోనిటౌన్, సెప్టెంబర్28, ప్రభాతవార్త;** విద్యార్థినీలు బాగా చదువుకుని లక్ష్యాలను సాధించాలని, చట్టాలపై విద్యార్థినీలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో డీయస్పీ సోమన్న ఆదేశాల మేరకు విద్యార్థినీలకు అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సమాజంలో ఆడవారిపై జరుగుతున్న నేరాలు, స్కూలు, కాలేజీల్లో జరుగుతున్న ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌ల గురించి వివరించారు. సైబర్‌నేరాలకు గురికావొద్దని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఎవరైనా విద్యార్థినీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. బ్యాడ్ టచ్, గుడ్ టచ్ ఏమిటో తెలుసుకోవాలన్నారు. విద్యార్థినీలు బాగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.

# మహిళలపై దాడులు,అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుదాం



**ఆదోని,సెప్టెంబరు 28,ప్రభాతవార్త** జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుల అణిచివేతలకు దళితులు,ఆదివాసీలు, మైనార్టీలు, మహిళలపై దాడులు,అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున,ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ప్రసాద్,వెంకప్ప, ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు,పిఒడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మణిలు పిలుపునిచ్చారు. పట్టణంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆద్వర్యంలో శనివారం పట్టణంలోని కృష్ణగుడి ఫంక్షన్ హాల్‌లో సభను నిర్వహించారు. ఈ సభకు పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు అఖండ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సమాజంలో మహిళలు, ఆదివాసీలు, మత మైనార్టీలపై దాడులు,హత్యలు, అత్యాచారాలు, కులవివక్షత,అసమానతలు,అణచివేతలు జరుగుతున్నాయని వీటిని నిరోధించడంలో నేటి పాలకులు ఘోరంగా విఫలమయ్యారన్నారు. వీటికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఈరన్న,తిక్కస్వామి,వలమన్న, ఏఐకెఎంఎస్ నాయకులు హనుమంతు,నాగరాజు,పిఒడబ్ల్యు మహిళా నాయకురాలు మాదేవమ్మ,విద్యార్థి సంఘం నాయకులు తిమ్మరాజు, సురేష్,భరత్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# జెమ్ కేర్ కామినేని హాస్పిటల్‌లో ఘనంగా వరల్డ్ హార్ట్ డే సెలబ్రేషన్స్



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్తః** కర్నూలు కొత్త బస్టాండ్ ప్రాంతం జెమ్ కేర్ కామినేని హాస్పిటల్‌లో వరల్డ్ హార్ట్ డే సెలబ్రేషన్స్ 2024ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆసుపత్రి ఎండి, సిఈఓ డా.ఎస్‌వి చంద్రశేఖర్, కార్డియాలజిస్టు డా.రాఘవేంద్ర చెరుకూరి సిటి సర్జన్ డా.సుధీర్‌కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.రాంమోహన్‌రెడ్డి, డా.మాధవి, డా.ఆదిత్య, డా.రవిబాబు, డా.బాలమురళీ కృష్ణ, ఆసుపత్రి సిబ్బంది డా.గణేష్ సిఓఓ, డిప్యూటి జనరల్ మేనేజర్ నదీమ్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ డా.కిమ్ కౌల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిఈఓ డా.ఎస్‌వి చంద్రశేఖర్, డా.రాఘవేంద్రలు మాట్లాడుతూ 1972 నుంచి ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 29న జరుపుకుంటారని ఈదినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్యసంస్థ, వరల్డ్ హార్ట్ ఫెడరేషన్‌లు సంయుక్తంగా నిర్వహిస్తాయని ఈరోజున ప్రతిఒక్కరు గుండెజబ్బులపై అవగాహన పెంచుకొని గుండెజబ్బులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకోవాలని తెలిపారు. కత్ల్యాబ్‌లో సాధించిన కొన్ని ఘనతల గురించి ఇలా చెపుకుంటూ వచ్చారు. కాంట్రాస్టు పిసిఐ (ఏకెఐ పెషేంట్స్)కు ఐవియుఎస్ ద్వారా చికిత్స రిటబ్లెషన్ మెథడ్‌ని క్యాల్సిఫైడ్ కరోనరీ ఆర్టరీస్‌లో ఉపయోగించామని లెఫ్ట్ బండల్ పర్మనెంట్ ఫేస్ మేకర్ ఇంప్లాంటేషన్ పిబిఎంవి, మెకానికల్ త్రోమ్బెక్టమి, రెనల్ ఆర్టరీ స్టెన్టింగ్, ఐవియుఎస్ గైడెడ్ పిటిసిఏ (ఇంట్రా వ్యస్క్యులర్ అల్ట్రా సౌండ్) కరోటిడ్ ఆర్టరీ స్టెటింగ్ ఇప్పటి వరకు 958కి పైగా గుండెకు సంబంధించిన కేసులు విజయవంతంగా చేశారని తెలిపారు. సెప్టెంబర్ 27న తమ ఆసుపత్రిలో దాదాపు 300 మందికి స్క్రీనింగ్ చేసి గుండెకు సంబంధించిన పరీక్షలు రూ.9 వేలు ఖర్చు అయ్యే ఆ పరీక్షలను ఉచితంగా చేశామని తెలిపారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా స్పెషల్ ప్యాకేజిగా రూ.5250ల విలువగల పరీక్షలు కేవలం రూ.1499లకు చేయబోతున్నామని ఈ అఫర్ అక్టోబర్ 27వ తేది వరకు ఉంటుందని పేర్కొన్నారు. సిఓఓ డా.గణేష్, డిప్యూటి జనరల్ మేనేజర్ నదీమ్ మాట్లాడుతూ రాబోయే కాలంలో సామాజికి స్వచ్ఛంద సేవాసంస్థలతో కలిసి కార్డియాక్‌కు సంబంధించిన వ్యాధుల గురించి ఎన్నో ఫ్రీ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# అందరికీ మొక్కలు పెంచాలనే తపన ఉండాలి

**– టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి**



**మిడుతూరు, సెప్టెంబర్28, ప్రభాతవార్త;** అందరిలోనూ మొక్కలు నాటి పెంచాలనే తపన ఉండాలని, అది విజయవంతమైన రోజు అంతా పచ్చదనమే కనపడుతుందని మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి అన్నారు. మిడుతూరు పరిసర ప్రాంతాల్లో వెలిసిన వనదేవతలు పరివాహక ప్రాంతంలో కాతా రమేష్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, వాసవీ దేవాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ భూమా కృష్ణమోహన్‌లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కాతా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ మన దేవత పరిసర ప్రాంతాల్లో చెట్లు మొక్కలు నాటడం వల్ల అవి పెద్దయ్యాక భక్తులకు నీడనిస్తూ ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. అలాగే అధికంగా చెట్లు ఉన్న ప్రాంతం సస్యశ్యాములమై మంచి వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఇది ప్రతిఒక్కరికీ ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. మొక్కలను నాటడమే కాదు వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరికీ ఉందని, ఇది ప్రతిఒక్కరూ గమనించాలని, అందరి సంరక్షణలో చెట్లు పెరిగితే అందరికీ శాశ్వత మేలు కలుగుతుందన్నారు. కర్నూలుకు చెందిన కాల్వ గడ్డ సుధాకర్ మొక్కలు నాటడానికి రూ.6 వేలు సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్ మధు, పీల్డ్ అసిస్టెంట్ కొట్టం మధుగోపాల్, మాజీ ఎంపీటీసీ కొండా నారాయణ, లక్ష్మినారాయణ, ఇంతియాజ్, బక్కన్న, తిరుపాలు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత....

**– రేషన్ బియ్యం తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం**

**– తహసీల్దార్ మల్లికార్జునస్వామి**



**కౌతాళంరూరల్, సెప్టెంబర్28, ప్రభాతవార్త;** అక్రమంగా తరలివెళ్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు తహసీల్దార్ మల్లికార్జునస్వామి శనివారం విలేకరులకు తెలిపారు. గత అర్ధరాత్రి అందిన సమాచారం మేరకు దాడులు చేయగా, బొలెరో వాహనంలో అక్రమంగా 34 సంచులు (20 క్వింటాళ్లు) బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. బీట్ కానిస్టేబుళ్లు వాహనాన్ని పట్టుకుని తహసీల్దార్ కార్యాలయానికి అప్పగించారన్నారు. ఈ బియ్యం ఎవరివి, ఎక్కడికి తరలిస్తున్నారన్న దానిపై విచారిస్తున్నట్లు తెలిపారు. ఈ బియ్యాన్ని ఆదోనిలోని గోడౌన్‌కు తరలించి సబ్‌కలెక్టర్ సమక్షంలో విచారిస్తామని చెప్పారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం నిరుపేద రేషన్‌కార్డుదారులకు అందించే బియ్యాన్ని తరలించడం చట్టరీత్యా నేరమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రజనీకాంత్‌రెడ్డి, పోలీసులు ఉన్నారు.

# పరిసరాల పరిశుభ్రత..మనందరి బాధ్యత

**–మంత్రాలయం సిఐ పుల్లెం రామాంజులు**

**మంత్రాలయం, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** మన చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ్సన బాధ్యత మనందరిపై ఉందని మంత్రాలయం సిఐ పుల్లెం రామాంజులు అన్నారు. శనివారం సిఐ ఆధ్వర్యంలో మంత్రాలయం పోలిస్ స్టేషన్,మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మాధవరంపోలిస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేశారు. పోలిస్ స్టేషన్‌ల ఆవరణంలో ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మన ఆరోగ్యాలను కాపాడుకోవచ్చున్నారు. ప్రతిఒక్కరు మొక్కలునాటి వాటిని పెంచాలన్నారు. తద్వారా వాతావరణ కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బందేనవాజ్,కృష్ణయ్య, వీరాంజినేయులు, వీరేష్,దశరథరాముడు,రాఘవేంద్ర తదితరులుపాల్గొన్నారు.



# సొంత డబ్బుతో రోడ్డు బాగు చేసిన ఆటో డ్రైవర్లు

**మద్దికెర,సెప్టెంబరు 28,ప్రభాతవార్త** మద్దికెర మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లు తమ సొంత డబ్బును ఒకిరినొకరు పోగు చేసుకుని ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న టువంటి రోడ్డుపై మట్టి తరలించి జెసిబి ద్వారా రోడ్డును చదును చేయడం జరిగింది. ప్రభుత్వాలు ఇప్పటికైనా మేల్కొని ప్రమాదాలు జరుగుతున్నటువంటి రోడ్డుపై దృష్టి సారించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గద్దల నాగరాజు,పారా రాము,నట్టు,అనిల్,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# డైవర్షన్ పాలిట్రిక్స్ మానుకో ముఖ్యమంత్రి గారు:మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

**క్రిష్ణగిరి, సెప్టెంబర్28, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. శనివారం రోజు క్రిష్ణగిరి మండలంలోని కర్లకుంట గ్రామం లో ఉన్న వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుంచి అత్యంత పవిత్రమైన తిరుమల లడ్డు గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అపవిత్రమైనదని వాఖ్యలు చేశాడన్నారు. దీనికి తమ పార్టి నాయకులు తీవ్రంగా తప్పుపట్టారు. ఛైర్మన్‌గా పనిచేసిన భూమన కరుణాకర్‌రెడ్డి తిరుమల లో ప్రమాణం చేశాడన్నారు. తమ పార్టి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తిరు మలకు కాలినడకన వెళ్లి దర్శనం చేసుకుంటానంటే మరలా డిక్లేరేషన్ వివాదంను తెరపైకి తెచ్చారు. గతంలో చాలసార్లు తిరుమల వెళ్లి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నాడన్నారు. అప్పుడులేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకు వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి వంద రోజుల పాలన గురించి సూపర్‌సిక్స్ పథకాల అమలు గురించి ప్రతిపక్షం నిలదీస్తుందన్న భయంతో ఇలా డైవర్షన్ రాజకీయాలు చంద్రబాబు చేస్తున్నాడన్నారు. ఇందుకు దేవదేవుని అడ్డం పెట్టుకొని తిరుమల ప్రతిష్టను దెబ్బతీసిన చంద్రబాబునాయుడుగారిని దేవదేవుడు శిక్షించాలని నేడు వైసీపీ పార్టి నాయకులతో కార్యకర్తలతో పూజలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల యం.పి.పి కంగాటి వెంకటరామిరెడ్డి, సర్పంచు సర్వేశ్వరి, నాయకులు మధురెడ్డి, తిమ్మరాజు, శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

